విశాఖపట్టణం
గురువారం 8 అక్టోబర్ 2026

For a pure tomorrow..

జయ జయహే

epaper.jayajayahey.com సంపుటి: 9 సంచిక: 237 వెల: రూ.5/- పేజీలు: 8

Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool

# సుప్రీంలో కేవియట్ దాఖలు

## స్థానిక ఎన్నికలపై ప్రభుత్వం ఫోకస్

**(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)**



స్థానిక సంస్థల ఎన్నికలను నిలిపేయాలని వైసీపీ దాఖలు చేసిన పిటిషన్‌పై తమ వాదనలు పరిగణనలోకి తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టును కోరింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టులో కేవియట్‌ను కూటమి సర్కార్ దాఖలు చేసింది. ఏపీలో 'సర్' ప్రక్రియ పూర్తి కాకుండానే స్థానిక ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధమైందని వైసీపీ పిటిషన్‌లో తెలిపింది. గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల్లో జనవరిలో ..మిగతా 2లో



# ఢిల్లీకి చంద్రబాబు

### విశాఖ మెట్రోపై కీలక భేటీ

### పెండింగ్ ప్రాజెక్టులపైనా చొరవ

### ప్రధాని మోదీ, మంత్రులతో అపాయింట్మెంట్లు

**(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం నుంచి రెండు రోజుల పాటు దేశ రాజధాని న్యూఢిల్లీలో పర్యటించనున్నారు. రాష్ట్ర అభివృద్ధి, పెండింగ్ ప్రాజెక్టుల ఆమోదం, ఆర్థిక నిధుల సమీకరణ లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులతో సీఎం భేటీ కానున్నారు. రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనను వేగవంతం చేయడం, కరవు పరిస్థితుల నుంచి ఉపశమనం పొందడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశం. వైజాగ్ మెట్రో రైల్ ప్రాజెక్టుతో పాటు అత్యంత ప్రతిష్మాత్మకంగా తలపెట్టిన విశాఖపట్నం ..మిగతా 2లో

# ప్రజల మాట వింటేనే నాయకులం

### సుదీర్ఘకాలం రాజకీయాల్లో కొనసాగగలం

### జగనన్న కాలనీల్లో ఖాళీ ప్లాట్లకు కొత్త కేటాయింపులు

### కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేద్దాం

### మంత్రివర్గ సమావేశంలో సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు





**(అమరావతి - జయజయహే)**

సచివాలయంలో మంత్రివర్గ భేటీ అనంతరం తాజా పరిమాణాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. జగనన్న కాలనీల్లో ఖాళీగా ఉన్న ప్లాట్లకు ఇక కొత్త కేటాయింపులు, లబ్ధిదారులకు మరింత వెసులుబాటు కల్పించేలా కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఇల్లు కట్టుకునేందుకు ఆసక్తి ఉన్నవారికి ప్లాట్లు ఇవ్వాలని చెప్పారు. ప్లాట్లు దక్కిన వారు తమకు అక్కర్లేదంటే మరో ప్రాంతంలో ఇవ్వాలని ఆదేశించారు. కర్మయోగి కార్యక్రమంలో భాగంగా మంత్రులు తమ శాఖల సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని చంద్రబాబు సూచించారు. మోదీని 'రైట్ టైమ్- రైట్ ప్లేస్- రైట్ లీడర్'గా చంద్రబాబు అభివర్ణించారు. నరేంద్ర మోదీ కార్యక్రమాలపై నిరంతరం ఫీడ్‌బ్యాక్ తీసుకుంటారని మంత్రి లోకేశ్ తెలిపారు. ప్రధానిగా ఉన్నప్పటికీ అందరి అభిప్రాయాలను మోదీ వింటారని సీఎం అన్నారు. మంత్రులు కూడా ప్రజలు చెప్పే విషయాలను శ్రద్ధగా విని సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. నాయకుడు ప్రజల మాట వింటేనే ఎక్కువకాలం జనంలో ఉండగలరని పేర్కొన్నారు. కేబినెట్ నిర్ణయాలను కలెక్టర్లకు వివరించి క్షేత్రస్థాయిలో సమీక్షించాలని చెప్పారు. స్వయం ఉపాధి సంఘాల వద్ద ఉన్న రూ.30,000 కోట్ల కార్పస్ నిధులను ప్రస్తావిస్తూ మిగిలిన గ్రూపులను కూడా ఆ స్థాయికి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి సూచించారు. కుప్పంలో ఇజ్రాయెల్ సాంకేతికతతో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలన్న తన ఆలోచనను గుర్తు చేసిన చంద్రబాబు, అదే సాంకేతికతను మోదీ గుజరాత్‌లో విజయవంతంగా అమలు చేయించారని తెలిపారు. కేబినెట్‌కు నలుగురు మంత్రులు గైర్హాజరైన ..మిగతా 2లో

# రణరంగం..!

### జంతర్ మంతర్ వద్ద ఉద్రిక్తత

### సీఈసీ జ్ఞానేశ్ రాజీనామాకు విపక్ష ఎంపీల పట్టు

### రోడ్డుపై పడుకుని ప్రియాంక నిరసన

### రాహుల్, ప్రియాంక సహా ఎంపీల అరెస్టు

**(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)**

దిల్లీలో మరోసారి తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. విపక్ష ఎంపీల సమావేశం అనంతరం, ఈసీ కార్యాలయానికి వెళ్లడానికి ప్రతిపక్ష ఎంపీలు సిద్ధంకావడంతో ఎన్నికల కమిషన్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున పోలీసులను మోహరించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తీరును ఖండిస్తూ, ఆయన రాజీనామా ..మిగతా 2లో



# ఆశాలకు గ్రాట్యుటీ

### విదేశీ యూనివర్శిటీలకు ఆమోదం

### 12 కిలకాంశాలకు గ్రీన్ సిగ్నల్

### రాష్ట్ర కేబినెట్ భేటీలో నిర్ణయాలు

2





### మా తుది తీర్పుకు లోబడే

# డేటా సెంటర్

### సొంత రిస్క్‌తో డేటా సెంటర్ ప్రాజెక్టు కొనసాగించొచ్చు

### చట్ట, పర్యావరణ నిబంధనలు పాటించాల్సిందే

### హైపర్ స్కేల్ డేటా సెంటర్ పై హైకోర్టు వ్యాఖ్యలు

**(అమరావతి - జయజయహే)**

విశాఖపట్నం రూరల్ మండలం పరిధిలోని అడవివరం, ముడసర్లోవ గ్రామాల్లో హైపర్ స్కేల్ డేటా సెంటర్ పార్క్ నిర్మాణం తాము ఇచ్చే తుది తీర్పునకు లోబడి ఉంటుందని హైకోర్టు స్పష్టం చేసింది. సొంత రిస్క్‌తో డేటా సెంటర్ ప్రాజెక్టును కొనసాగించుకోవచ్చని ధర్మాసనం పేర్కొంది. కేవలం పెట్టుబడి పెట్టినంత మాత్రాన ఎటువంటి హక్కులు లేదా ఈక్విటీ కోరడానికి వీల్లేదని ..మిగతా 2లో

# ఓటర్ల నమోదుకు స్పెషల్ డ్రైవ్

### నిరసనల వేళ ఈసీ నిర్ణయం

### సర్ పూర్తయిన రాష్ట్రాల్లో అమలు



**(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)**

ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ పై రాజకీయ వివాదం కొనసాగుతున్న వేళ భారత ఎన్నికల సంఘం కీలక చర్య చేపట్టింది. 'సర్' ప్రక్రియ పూర్తయిన రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఓటర్ల నమోదుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టనుంది. జాబితాలో చోటు దక్కని అర్హులైన ఓటర్లు, కొత్తగా ఓటు హక్కు పొందిన యువత కోసం ప్రత్యేక డ్రైవ్ ప్రారంభించాలని ఎన్నికల అధికారులను ఆదేశించింది. 'సర్'కు ముందు ఓటర్ల జాబితాలో పేరు ఉండి.. సవరణ తర్వాత కనిపించని అర్హులైన వ్యక్తులను ఈ ప్రత్యేక కార్యక్రమంలో గుర్తించనున్నారు. అలాగే 18 ఏళ్లు నిండిన కొత్త ఓటర్లు, యువ ఓటర్లు కూడా తమ పేర్లను నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోనున్నారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో బూత్ స్థాయి అధికారులు కీలక పాత్ర పోషించనున్నారు. వారు 'సర్'కు ముందు ఉన్న ఓటర్ల జాబితాను, ప్రస్తుత జాబితాను పోల్చి.. గతంలో పేరు ఉండి ప్రస్తుతం కనిపించని వారి వివరాలను గుర్తిస్తారు. అవసరమైన చోట ఇంటింటికీ వెళ్లి వివరాలను ధ్రువీకరిస్తారు. వ్యక్తి అర్హుడిగా తేలితే ..మిగతా 2లో

### ఓటర్ల జాబితా

# పునపరిశీలన

### 46.62 లక్షల పేర్లను ఇంటింటికెళ్లి పరిశీలిస్తాం

### సీఈసీ వివేక్ యాదవ్ వెల్లడి

2



For a pure tomorrow.. జయహో

# మా తుది తీర్పుకు లోబడే డేటా సెంటర్




**మొదటి పేజీ తరువాయి...**

తేల్చిచెప్పింది. చట్ట, పర్యావరణ నిబంధనలకు అనుగుణంగానే డేటా సెంటర్ నిర్మాణం జరగాలని కోర్టు ఆదేశించింది. పూర్తి వివరాలతో కౌంటర్ వేయాలని ప్రతివాదులను ఆదేశిస్తూ విచారణను న్యాయస్థానం వాయిదా వేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, జస్టిస్ చల్లా గుణరంజన్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. నిబంధనలకు విరుద్ధంగా సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానానికి చెందిన 160 ఎకరాల భూములను హైపర్ స్కేల్ డేటా సెంటర్ పార్క్ లిమిటెడ్ సంస్థకు ఇస్తున్నారని, పర్యావరణ అనుమతులు లేకుండానే నిర్మాణం జరుగుతోందంటూ పర్యావరణవేత్త జల్ బిరాదరి, జాతీయ కన్వీనర్ బొలిశెట్టి సత్యనారాయణ హైకోర్టులో పిల్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

మంగళవారం విచారణలో పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ డేటా సెంటర్ ఏర్పాటుకు తాము వ్యతిరేకం కాదని, అయితే అక్కడ పర్యావరణ నిబంధనలు అనుసరించడం లేదన్నారు. వన్యప్రాణుల సంరక్షణ కేంద్రం, క్యాచ్‌మెంట్ ప్రాంతానికి కిలోమీటర్ దూరంలో డేటా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. ఈ ప్రాజెక్టు "ఏ" కేటగిరీ పరిధిలోకి వస్తుందని, కేంద్ర ప్రభుత్వ అనుమతి తప్పనిసరి వాదించారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకొని యథాతథ స్థితి ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.

అన్ని అంశాలూ పరిశీలించాలకే అనుమతులు: రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపిస్తూ, అన్ని అంశాలనూ క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందని తెలిపారు. పర్యావరణ అనుమతులను సవాలు చేస్తూ వీఎస్ కృష్ణ జాతీయ హరిత ట్రైబ్యునల్‌లో పిటిషన్ దాఖలు చేశారని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ 'బి' కేటగిరీ పరిధిలోకి వస్తుందన్నారు.

డేటా సెంటర్ తరఫున సీనియర్ న్యాయవాది అవినాష్ దేశాయ్ వాదనలు వినిపిస్తూ, డేటా సెంటర్ల ఏర్పాటుకు ప్రత్యేక పర్యావరణ అనుమతులు అవసరం లేదని, భవనాల నిర్మాణం కింద పర్యావరణ అనుమతులు తీసుకుంటే సరిపోతుందని కేంద్ర ప్రభుత్వం ఇటీవల స్పష్టం చేసిందని తెలిపారు. పూర్తి వివరాలతో కౌంటర్ అఫిడవిట్‌ను దాఖలు చేసేందుకు ఆయన గడువు కోరారు.

# సుప్రీంలో కేవియట్ దాఖలు

**మొదటి పేజీ తరువాయి...**

ఉన్న డేటానే పరిగణనలోకి ప్రభుత్వం తీసుకుందని వైసీపీ ఆరోపించింది. ఏపీ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్లపై ఈనెల(అక్టోబరు) 1వ తేదీన తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. వార్డుల విభజనను చేసుకోవచ్చని, స్థానిక ఎన్నికలు నిర్వహించవచ్చని ప్రభుత్వానికి అనుకూలంగా హైకోర్టు తీర్పు ఇచ్చింది. హైకోర్టు ఎన్నికల నిర్వహణకు పచ్చజండా ఊపడంపై సుప్రీంకోర్టులో వైసీపీ పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ వైసీపీ దాఖలు చేసిన పిటిషన్‌లో తమ వాదనలు వినాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ఆ తర్వాతే తగిన ఆదేశాలు ఇవ్వాలని సర్కార్ కేవియట్ దాఖలు చేసింది. సోమవారం పిటిషన్ దాఖలు చేసి.. వెంటనే సీజేఐ కోర్టులో వైసీపీ తరఫు న్యాయవాది మెన్షన్ చేశారు. ఏపీలో ఏ క్షణంలోనైనా ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడానికి అవకాశం ఉందని న్యాయవాది తెలిపారు. వెంటనే ఈ విషయంపై విచారణ చేపట్టాలని కోరారు. అయితే, ఈ విషయాన్ని పూర్తిగా పరిశీలిద్దామని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు. 'సర్' ప్రక్రియ మొత్తం ముగిసిన తర్వాతే... స్థానిక ఎన్నికలను నిర్వహించేలా ఏపీ ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో వైసీపీ తరఫు న్యాయవాది పేర్కొన్నారు. 'వార్డుల సరిహద్దులు ఫ్రీజ్ కావు' అని మెన్షన్ చేసిన సమయంలో సుప్రీంకోర్టు ఈ మేరకు వ్యాఖ్యానించింది. మున్సిపాలిటీ సరిహద్దుల 'ఫ్రీజింగ్' వార్డులకు వర్తించదని మెన్షన్ సమయంలో ధర్మాసనంలో న్యాయమూర్తి జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చీ స్పష్టం చేశారు.



# ఓటర్ల జాబితా పునపరిశీలన

## 46.62 లక్షల పేర్లను ఇంటింటికెళ్లి పరిశీలిస్తాం

## సీఈసీ వివేక్ యాదవ్ వెల్లడి

(అమరావతి - జయజయహే)

ఓటర్ల జాబితా పున:పరిశీలనకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ ప్రకటించారు. తొలగించిన 46.62 లక్షల పేర్లను ఇంటింటికెళ్లి పరిశీలిస్తామని పేర్కొన్నారు. రేపటి నుంచి బీఎల్‌ఓలు ఇంటింటికీ వెళ్లనున్నారని తెలిపారు. తొలగించిన ఓటర్ల పరిస్థితిపై మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామని వెల్లడించారు. మరణం, శాశ్వత వలస, డూప్లికేట్ నమోదులతో ఓటర్లను తొలగించినట్లు స్పష్టం చేశారు. ఎస్‌ఐఆర్ గణనలో 44,89,512 మంది ఓటర్లు అందుబాటులో లేరని గుర్తించామని అన్నారు. జులై 31వ తేదీన 3,71,38,182 మంది ఓటర్లతో ముసాయిదా జాబితా విడుదల చేశామని ప్రస్తావించారు. నోటీసు దశలో మరో 1,73,071 మంది అనర్హులుగా గుర్తించామని సీఈవో వివేక్ యాదవ్ తెలిపారు. 46,62,583 మంది తొలగించిన ఓటర్ల జాబితాతో ఇంటింటికీ బీఎల్‌ఓలు వెళ్తారని చెప్పారు. పొరపాటున పేరును తొలగిస్తే ఫారం-6తో మళ్లీ నమోదు చేసుకోవచ్చని సూచించారు. బీఎల్‌ఓల పరిశీలన అనంతరం నిరంతర సవరణలో అర్హులైన వారి పేర్లను చేరుస్తామని వెల్లడించారు. కొత్తగా అర్హత పొందిన వారు కూడా ఫారం-6 ద్వారా నమోదు చేసుకోవచ్చని సూచించారు. అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి తీసివేయకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అర్హత లేని నమోదులను ఓటర్ల జాబితాలో లేకుండా ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని సీఈవో వివేక్ యాదవ్ తెలిపారు. ఈనెల(అక్టోబరు) 16వ తేదీన ఏపీలో ఎస్‌ఐఆర్-2026 తుది ఓటర్ల జాబితా విడుదల చేస్తామని చెప్పుకొచ్చారు. తుది జాబితా తర్వాత కూడా నిరంతర సవరణ ద్వారా ఓటర్లు నమోదు చేసుకోవచ్చని సూచించారు. జనవరి 1, ఏప్రిల్ 1, జులై 1, అక్టోబరు 1 అర్హత తేదీలుగా ప్రకటించారు. తదుపరి జనవరి 1ను అర్హత తేదీగా వార్షిక సంక్షిప్త సవరణ చేస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చడమే తమ లక్ష్యమని సీఈవో వివేక్ యాదవ్ స్పష్టం చేశారు.



## ప్రజల మాట

# వింటేనే నాయకులం

**మొదటి పేజీ తరువాయి...**

అంశంపై మీడియా కథనాలను సీఎం ప్రస్తావించారు. అమాత్యులు రాకపోవడానికి కారణాలు తనకు తెలుసని, ఇకపై అన్ని విషయాలను మీడియాకు స్పష్టంగా వివరించాలని ముఖ్యమంత్రి సూచించారు. మరోవైపు సీఎం చంద్రబాబుతో మంత్రి నారాయణ సమావేశమయ్యారు. రాజధానిలో కేటగిరి-4, ఎండోమెంట్ భూముల అంశంపై చర్చించారు. వీటిపై స్పందించిన ముఖ్యమంత్రి భూములకు సంబంధించిన న్యాయపరమైన అంశాలను పరిశీలించిన తర్వాత మరోసారి తన దృష్టికి తీసుకురావాలని నారాయణకు తెలిపారు.

# ఆశాలకు గ్రాట్యుటీ

## విదేశీ యూనివర్శిటీలకు ఆమోదం

## 12 కీలకాంశాలకు గ్రీన్ సిగ్నల్

## రాష్ట్ర కేబినెట్ భేటీలో నిర్ణయాలు

(అమరావతి - జయజయహే)

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముగిసింది. సచివాలయంలో భేటీలో ప్రజా సంక్షేమం, ఆరోగ్యం, విద్య, భూ కేటాయింపులు, మౌలిక వసతుల కల్పనకు సంబంధించి మొత్తం 12 కీలక అజెండా అంశాలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. వైద్యారోగ్య రంగం బలోపేతం, ఆశా కార్యకర్తలకు ఆర్థిక భద్రత, విదేశీ యూనివర్సిటీల ఆహ్వానం వంటి పలు ప్రాధాన్య అంశాలపై ప్రభుత్వం సమగ్రంగా చర్చించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విధి నిర్వహణలో మరణించిన అర్హత కలిగిన ఆశా కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక ఊరట కల్పిస్తూ గ్రాట్యుటీ చెల్లింపు ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఆశా కార్యకర్త అందించిన ప్రతి ఏడాది సర్వీసుకు రూ. 5,000 చొప్పున లెక్కించి గ్రాట్యుటీ అందజేస్తారు. ఒక్కో బాధిత కుటుంబానికి గరిష్ఠంగా రూ. 1.50 లక్షల వరకు గ్రాట్యుటీ రూపంలో అందుతుంది. బాపట్ల జిల్లా రేపల్లెలోని 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసేందుకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. ఆసుపత్రి భవన నిర్మాణాలు, ఆధునిక పరికరాల కల్పనకు రూ. 58.42 కోట్లు మంజూరు చేశారు. మెరుగైన వైద్య సేవలందించేందుకు అదనంగా 66 నూతన పోస్టులను మంజూరు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ లభించింది. ఉద్యానవన రంగానికి సంబంధించి కీలక సమాచారం, డేటా నిర్వహణ కోసం హార్టికల్చర్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఏర్పాటుకు ఆమోదం ఇచ్చారు. రూ. 20.62 కోట్ల అంచనా వ్యయంతో రూపుదిద్దుకుంటున్న ఈ ప్రాజెక్టును 72 నెలల పాటు అమలు చేయనున్నారు. తల్లికి వందనం పథకం 2026-27 సంవత్సరపు మార్గదర్శకాలు, పరిపాలనా అనుమతులకు కేబినెట్ రాటిఫికేషన్ ఇచ్చింది. సంక్షేమ వసతి గృహాలు (హాస్టళ్లు), రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థుల డైట్ ఛార్జీల పెంపుదలపై జారీ చేసిన ఉత్తర్వులకు రాటిఫికేషన్ లభించింది. విశాఖపట్నం జిల్లా మరికవలసలో గిరిజన విద్యార్థుల కోసం ××ు-జీజుజు, చీజుజు పోటీ పరీక్షలకు నిష్ణాతులతో ఇంటెన్సివ్ రెసిడెన్షియల్ కోచింగ్ అందించేలా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. ఏపీ విద్యా చట్టం-1982కి సవరణలు చేస్తూ.. విదేశీ ఉన్నత విద్యాసంస్థలు, ప్రముఖ ప్రైవేట్ యూనివర్సిటీల క్యాంపస్‌లను రాష్ట్రంలో నెలకొల్పేందుకు 'కొత్త పాలసీ--2026'కి కేబినెట్ ఆమోదముద్ర వేసింది. ఈ సంస్థలకు కల్పించాల్సిన ప్రోత్సాహకాలు, సదుపాయాలపై సమగ్ర విధానాన్ని రూపొందించారు. ఎన్టీఆర్ జిల్లాలో అభ్యంతరం లేని ప్రభుత్వ పోరంబోకు భూముల్లో ఆక్రమణల క్రమబద్ధీకరణ నిమిత్తం గతంలో జారీ చేసిన ఉత్తర్వులకు కేబినెట్ రాటిఫికేషన్ ఇచ్చింది. వైఎస్సార్ కడప జిల్లా పాతూరులో పురాతన ఆలయ అభివృద్ధి పనుల కోసం 7.66 ఎకరాల ప్రభుత్వ భూమిని దేవాదాయ శాఖకు బదిలీ చేసేందుకు అనుమతి లభించింది. ప్రకాశం జిల్లా కొండపిలో బాలుర రెసిడెన్షియల్ స్కూల్, హాస్టల్ నిర్మాణానికి 7 ఎకరాల భూమి వర్గీకరణ మార్పునకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కుప్పం ప్రాంత అభివృద్ధి సంస్థ అధికారుల అతిథి గృహం నిర్మాణం కోసం 1.69 ఎకరాల భూమి వర్గీకరణ మార్పునకు ఆమోదం లభించింది.



# రణరంగం..!

**మొదటి పేజీ తరువాయి...**

డిమాండ్‌తో విపక్ష ఇండియా కూటమి ఎంపీలు జంతర్‌మంతర్ వద్ద ఆందోళనకు దిగారు. జంతర్ మంతర్ నిరసనలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంమత్రి అమిత్‌షాలు జ్ఞానేశ్ ద్వారా ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడితే తనపై ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేస్తున్నారని, వాటిని తాను మెడల్స్ భావిస్తానని తెలిపారు. ఇప్పటి వరకు తనపై 45 ఎఫ్‌ఐఆర్‌లు ఉన్నాయని, 100 మెడల్స్ సాధించడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.

**రోడ్డుపై పడుకొని ప్రియాంక గాంధీ నిరసన**

సీఈసీకి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టేందుకు కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే సహా విపక్ష ఎంపీలు బస్సుల్లో జంతర్‌మంతర్‌కు బయలుదేరగా, వారిని అడ్డుకోవడానికి వందలాది మంది భద్రతా బలగాలు మోహరించాయి. ఈ క్రమంలో జంతర్‌మంతర్ వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. దిల్లీ పోలీసుల తీరుపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, "ఎంపీలతో ప్రవర్తించే తీరు ఇదేనా? ఎంపీలను కొడతారా? ఈడ్చి పడేస్తారా? ఈసీని కలుద్దామని ఎంపీలు అడగడం నేరమా?" అంటూ మండిపడ్డారు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, విపక్ష ఎంపీలను పోలీసులు అరెస్టు చేశారు.

# ఓటర్ల నమోదుకు స్పెషల్ డ్రైవ్

**మొదటి పేజీ తరువాయి...**

అక్కడే ఫారం-6 దరఖాస్తును పూర్తి చేయించేందుకు సహకరిస్తారు. బూత్ స్థాయి అధికారులకు ఎన్నికల సంఘం నిర్దిష్ట లక్ష్యాన్ని కూడా ఇచ్చింది. ఒక్కో బీఎల్ఓ వారానికి 20 నుంచి 25 మంది ఓటర్లను పరిశీలించేలా, మొత్తం కార్యక్రమాన్ని సుమారు ఒక నెలలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఓటర్ల నమోదును సులభతరం చేసేందుకు బూత్ స్థాయి శిబిరాలు నిర్వహించాలని కూడా ఎన్నికల సంఘం ఆదేశించింది. ఇప్పటికే 'సర్' పూర్తయిన 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేయాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. 'సర్' ప్రక్రియపై ప్రతిపక్ష పార్టీలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ఎన్నికల సంఘంపై, కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ రెండ్రోజులుగా దేశ రాజధాని ఢిల్లీలో భారీ నిరసన కార్యక్రమాలు చేపడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం కీలక నిర్ణయాలు తీసుకుంది.



# ఢిల్లీకి చంద్రబాబు

**మొదటి పేజీ తరువాయి...**

బీచ్ కారిడార్ నిర్మాణానికి సంబంధించిన కేంద్ర ప్రభుత్వ అనుమతులను త్వరితగతిన మంజూరు చేయాల్సిందిగా ప్రధాని మోదీని సీఎం కోరనున్నారు. ఎల్ నీనో ప్రభావం వల్ల రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులను ఎదుర్కొనేందుకు, రైతులకు సాయం అందించేందుకు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ లేదా సహాయం అందించాలని ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలను అర్థించనున్నారు. కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో జరిగే భేటీలో గోదావరి నది నుంచి సముద్రంలోకి వృథాగా పోతున్న వరద నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవడం, నదుల అనుసంధానం ప్రాజెక్టులపై చర్చించనున్నారు. వచ్చే ఏడాది కుంభమేళా తరహాలో అత్యంత వైభవంగా నిర్వహించనున్న గోదావరి పుష్కరాలు ఏర్పాట్లకు కేంద్రం నుంచి అవసరమైన ఆర్థిక, లాజిస్టిక్ మద్దతును అందించాల్సిందిగా ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లను కోరనున్నారు. రాయలసీమ ప్రాంతాన్ని గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా మార్చే ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశం కానున్నారు. కేంద్ర రహదారి రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమై రాష్ట్రంలో జాతీయ రహదారుల అనుసంధానం, నూతన రోడ్డు ప్రాజెక్టులపై చర్చలు జరపనున్నారు. పర్యటనలో భాగంగా గురువారం రోజున కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ నిర్వహించే భాగస్వామ్య సదస్సు ముందస్తు కార్యక్రమంలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి సీఎం చంద్రబాబు పాల్గొంటారు. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు, పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేసేందుకు పారిశ్రామికవేత్తలతో కీలక సమావేశాలు నిర్వహించనున్నారు. అనంతరం గురువారం అర్ధరాత్రికి సీఎం చంద్రబాబు తిరిగి అమరావతి చేరుకుంటారు.

# కాంట్రాక్ట్ బంధం వీడాలి.. ఉద్యోగ భద్రత రావాలి!





## మెడికల్ కాంట్రాక్ట్ ఉద్యోగుల రాష్ట్రవ్యాప్త శాంతియుత పోరాటం

**రాజమహేంద్రవరం: జయ జయహే : అక్టోబర్ 8**

:మెడికల్ అండ్ హెల్త్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ వెంటనే రెగ్యులర్ చేయాలని, రెగ్యులర్ ప్రక్రియ పూర్తయ్యే వరకు 100 శాతం గ్రాస్ జీతం అమలు చేయాలని డిమాండ్ చేస్తూఏపి మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా శాంతియుత నిరసనలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా తూర్పుగోదావరి జిల్లాలో కాంట్రాక్ట్ ఉద్యోగులు నిరసన చేపట్టారు.ఎపి ఎన్జీవోస్ జిల్లా ప్రెసిడెంట్ మాధవరావు మాట్లాడుతూ.. ఏళ్లుగా ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖలో సేవలందిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి త్వరగా పరిష్కరించాలని కోరారు. ఉద్యోగులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలన్నారు. హెచ్ఆర్పిఐసిఐ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు సత్య మాట్లాడుతూ.. ప్రజలకు నిరంతరం వైద్య సేవలందిస్తున్న ఉద్యోగుల హక్కులను ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. వారి రెగ్యులరైజేషన్ డిమాండ్‌ను పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.కాంట్రాక్ట్ ఉద్యోగులు మాట్లాడుతూ.. “ఏళ్లుగా ప్రజలకు సేవ చేస్తున్నాం.. మాకు మాత్రం ఉద్యోగ భద్రత లేదు. రెగ్యులర్ చేసి మా కుటుంబాలకు భరోసా కల్పించాలి” అని ఆవేదన వ్యక్తం చేశారు. “మా సేవలకు గౌరవం.. మా హక్కులకు న్యాయం” అంటూ నినదించారు.న్యాయం జరిగే వరకు శాంతియుత పోరాటం కొనసాగుతుందని జెఎసి నాయకులు స్పష్టం చేశారు. నిరసనలో కాంట్రాక్ట్ ఉద్యోగుల జెఎసి నాయకులు, ఎపిఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం సత్యనారాయణ రాజు, జిల్లా సెక్రెటరీ విజయ కృష్ణ, నగర సెక్రెటరీ సత్యంమూర్తిహెచ్ఆర్పిఐసిఐ ఇండియా జనరల్ సెక్రెటరీ బిందు చౌదరి,మెడికల్ కాంట్రాక్టు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## బుదరాళ్ల పంచాయతీలో
# కొత్త బీటీ రోడ్ల ప్రారంభోత్సవం

**కొయ్యూరు, (జయ జయహే న్యూస్) అక్టోబర్ 8,**

కొయ్యూరు మండలం బుదరాళ్ల పంచాయతీలో ప్రధానమంత్రి జన్మాన్ గ్రామ సడక్ యోజన పథకం ద్వారా “అడవి తల్లి బాట” పేరుతో నూతనంగా వేసిన బీటీ రోడ్ల ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు, కో-ఆపరేటివ్ చైర్మన్ సుమర్ల సాంబశివ మాట్లాడుతూ.బాలరేవుల నుంచి లోయలపాలెం మీదుగా కూనుకూరు వరకు 4 కిలోమీటర్లు - రూ. 3 కోట్ల 3 లక్షలు మంజూరు అయ్యాయాన్నారు.కూనుకూరు నుంచి పోకలపాలెం వరకు - 3.30 కిలోమీటర్లు - రూ. 2 కోట్ల 78 లక్షలు,గోధుమలంక వరకు - 3.54 కిలోమీటర్లు - రూ. 3 కోట్ల 42 లక్షల నిధులతో కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సారథ్యంలో పల్లెల్లో బీటీ రోడ్ల నిర్మాణం జరుగుతోందని తెలిపారు.గత వైసీపీ అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాలు బుదరాళ్ల పంచాయతీలో గమేళా సిమెంట్ కూడా వేయలేని పరిస్థితి ఉండేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల్లో పంచాయతీ మొత్తం బీటీ రోడ్లతో పరుగులు పెడుతోందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు గాం రమాదేవి, క్లస్టర్ ఇంచార్జ్ బోనంగి సత్యవతి, బీజేపీ మహిళా నాయకురాలు లోకుల అచ్యుతవాణి, కూనిశెట్టి చంద్రరావు, బీజేపీ కొర్ర త్రినాథ్, మాజీ వార్డు సభ్యుడు సాగిన సంజీవ్, యూనిట్ ఇంచార్జ్ లు గాలి చిన్నారావు, లోతా సింహాచలం, అల్లు బాలరాజు, సురేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు పొట్టిక అర్జున్, గాలి శేఖర్, పంచాయతీ ప్రజలు, మహిళలు తదితరులు.



# జన్మదిన వేడుక కాదు.. సేవా సంకల్పం

## ఆపన్నులకు ఆపన్నహస్తంగా తడాల విష్ణు చక్రవర్తి

**రాజమహేంద్రవరం:జయ జాయిహే : అక్టోబర్ 8**

కడియంజన్మదిన వేడుకలను ఆర్భాటాలకు పరిమితంచేయకుండాసేవా కార్యక్రమాలతో సార్థకం చేసుకున్నారు బుర్రిలంక శ్రీ ఈశ్వర ఫామ్ అండ్ నర్సరీ అధినేత, టివిసి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తడాల విష్ణు చక్రవర్తి. కడియం, ధవళేశ్వరం,నామవరం, బొమ్మూరు ప్రాంతాల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.కడియం ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో గిరిజాల బాబుతో కలిసి రోగులను పరామర్శించి పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ధవళేశ్వరం స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్‌లో పండ్లు, భోజన ప్యాకెట్లు అందజేశారు. నామవరంమానవీయ ఐక్య సేవాఅసోసియేషన్ ఆశ్రమంలోని వృద్ధులు, దివ్యాంగులకు పండ్లు, వస్త్రాలు, భోజనం పంపిణీ చేసి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు.అనంతరం బొమ్మూరు కాలనీలో కుష్ఠ వ్యాధిగ్రస్తులను పరామర్శించి పండ్లు పంపిణీ చేశారు.జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం అభినందనీయమని పలువురు పేర్కొంటూ విష్ణు చక్రవర్తికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చక్రవర్తి కుటుంబ సభ్యులు రాజరాజేశ్వరి, వీర సూర్య కృష్ణ కుమార్, సత్య, షహనా రాజేశ్వరి, యశ్వంత్ చక్రవర్తి, అర్జునరావు, దుర్గా భవాని, విష్ణు శృతిక్, చినబాబు, సుంకరలక్ష్మీనారాయణ, శ్రీలక్ష్మి, ఆశిష్, అక్షిత్ లతో పాటు చిలుకూరి రామకృష్ణ, ఆకుల సుధాకర్, దొడ్డా బుజ్జి, సాపిరెడ్డి కామేష్, సర్కార్ భాషా తదితరులు పాల్గొన్నారు.



# మాజీ జీసీసీ చైర్మన్ ఎం.వి.వి.ప్రసాద్‌కు ఘనంగా జన్మదిన సత్కారం

## కొయ్యూరులో ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో వేడుకలు

**కొయ్యూరు (జయ జయహే న్యూస్ ) అక్టోబర్ 8,**

కొయ్యూరు మండలంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో గిరిజన సహకార సంస్థ జీసీసీ మాజీ చైర్మన్ ఎం .వి .వి.ప్రసాద్ జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా స్థానిక పత్రికా సోదరులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి, పూల బొకేలను అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి, ఏజెన్సీ ప్రజల సంక్షేమానికి ఎం .వి .వి .వి . ప్రసాద్ చేసిన అంకితభావంతో కూడిన కృషిని ఈ సందర్భంగా జర్నలిస్టులు ప్రత్యేకంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో పత్రికా ప్రతినిధులు ఉబ్బల అప్పారావు, వాసు,వినోద్. సత్తిబాబు,సత్యనారాయణ,మూర్తి, రమణ, కనకరావు, గోపాల్, అశోక్ లాల్, జగదీష్, భద్రచలం,శేషు తదితరులు పాల్గొని ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



# నిడదవోలులో టీడీపీ యూనిట్ స్థాయి సమావేశం

**నిడదవోలు జయ జయహే ప్రతినిధి :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ చైర్మన్, నిడదవోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి బూరుగుపల్లి శేషారావు ఆదేశాల మేరకు ప్రతి నెలా బుధవారం నిర్వహించే యూనిట్ స్థాయి సమావేశం పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగింది.ఈ సమావేశంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు కోమ్మిన వెంకటేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుపతి సత్యనారాయణ, క్లస్టర్ యూనిట్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీ బలోపేతం, క్షేత్రస్థాయి కార్యకలాపాలపై నాయకులు, కార్యకర్తలతో చర్చించారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు సూచించారు. యూనిట్ స్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు.



# “జిజిహెచ్ లో ప్రాణరక్షణ కవచం!

## క్రిటికల్ కేర్ యూనిట్ లాంఛనంగా ప్రారంభించిన సూపరింటెండెంట్ డాక్టర్ కె .రాంబాబు

**రాజమహేంద్రవరం: జయ జయహే :**

అక్టోబర్ 8:తూర్పుగోదావరి జిల్లా ప్రజలకు మరింత మెరుగైన అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. రాజమహేంద్రవరం జిజిహెచ్‌లో ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ బుధవారం ప్రారంభమైంది.ఆసుపత్రి నూతన సూపరింటెండెంట్ డాక్టర్ కె . రాంబాబు యూనిట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. బాధ్యతలు స్వీకరించిన రెండో రోజే క్రిటికల్ కేర్ సేవలను అందుబాటులోకి తీసుకురావడం విశేషంగా నిలిచింది.రాష్ట్రంలోని జిల్లా కేంద్రాల ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్రిటికల్ కేర్ యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టగా, సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిన తొలి యూనిట్‌గారాజమహేంద్రవరం జిజిహెచ్ నిలిచిందని అధికారులు తెలిపారు.ప్రమాదాలు, గుండెపోటు, శ్వాసకోశ సమస్యలు తదితర అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులకు ఇకపై 24 గంటలూ నిపుణుల వైద్యుల పర్యవేక్షణలో ఆధునిక పరికరాలతో చికిత్స అందనుంది. దీంతో అత్యవసర రోగులకు మెరుగైన వైద్యం అందించే అవకాశం ఏర్పడింది.డాక్టర్ కె . రాంబాబు మాట్లాడుతూ, రోగులకు నాణ్యమైన వైద్యం అందించడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. క్రిటికల్ కేర్ యూనిట్ ప్రారంభం ఆరంభం మాత్రమేనని, జీజీహెచ్‌లో మరిన్ని ఆధునిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చి ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# నూతన ఎ.ఎస్పీగా బాధ్యతలు.. ఐజి , ఎస్పీతో మర్యాదపూర్వక భేటీ

**రాజమహేంద్రవరం: జయ జయహే**

అక్టోబర్ 8:రాజమహేంద్రవరం సెంట్రల్ జోన్ నూతన అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ తరుణ్ పహ్వా, ఐపీఎస్ ఏలూరు రేంజ్ ఐజి జి.వి.జి. అశోక్‌కుమార్, తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ను జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఐజి , ఎస్పీలకు పుష్పగుచ్ఛాలు అందజేశారు. నూతన బాధ్యతలు చేపట్టిన ఎ.ఎస్పీ డాక్టర్ తరుణ్ పహ్వాకు ఐజి , ఎస్పీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి, బాధ్యతల్లో విజయవంతంగా రాణించాలని ఆకాంక్షించారు.

# పవన్ గెలుపుపై మేడా ‘క్వశ్చన్ మార్క్’

**రాజమహేంద్రవరం: జయ జయహే : అక్టోబర్ 8**



ఎన్నికల కమిషన్ పూర్తిగా కలుషితమైందని, 2004 నుంచే ఈ పరిస్థితి ప్రారంభమైందని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ ఆరోపించారు. జ్ఞానేశ్వర్ సారథ్యంలో ఎన్నికలు జరిగితే భారతదేశ ప్రజాస్వామ్యానికే పెను ప్రమాదమని వ్యాఖ్యానించారు. ఈసీని మోదీ నియంత్రిస్తున్నారని, ఎన్నికల కమిషన్‌లో పారదర్శకత లేదని విమర్శించారు.గత ఎన్నికల్లో గుర్తు విషయంలో తాను చేసుకున్న దరఖాస్తును మాయం చేసి, పవన్ కళ్యాణ్‌కు ఈసి కొమ్ముకాసిందనిఆరోపించారు.బిజెపి సీట్లు పెంచుకునేలా కుట్ర జరిగిందని పేర్కొన్నారు. తన ఆరోపణలపై ఎవరైనా బహిరంగ చర్చకు వస్తే ఆధారాలతో నిరూపించేందుకు సిద్ధమని సవాల్ విసిరారు.పవన్ కళ్యాణ్, జనసేన పార్టీ గెలుపు పూర్తిగా అక్రమమని నిరూపించే దమ్ము తనకుందని, తన ఆరోపణలను ఎదుర్కొనే ధైర్యం పవన్ కళ్యాణ్‌కు ఉందా? అని మేడా శ్రీనివాస్ ప్రశ్నించారు.



# సూపరింటెండెంట్ డా. రాంబాబుకు కాంగ్రెస్ నేతల వినతి

**రాజమహేంద్రవరం: జయ జయహే :అక్టోబర్ 7:**

రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రి నూతన సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన డా. కె . రాంబాబును కాంగ్రెస్ పార్టీ రాజమహేంద్రవరం పార్లమెంట్ కో-ఆర్డినేటర్ టికె విశ్వేశ్వరరెడ్డి, రాజమహేంద్రవరం అర్బన్ జిల్లా అధ్యక్షులు బాలేపల్లి మురళీధర్ మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు.ఈ సందర్భంగా టికె విశ్వేశ్వరరెడ్డి, బాలేపల్లి మురళీధర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలను సామాన్యులకు మరింత అందుబాటులోకి తీసుకురావాలని, అవినీతిని అరికట్టాలని, మౌలిక సదుపాయాలను పెంచాలని కోరారు. ముఖ్యంగా అంబులెన్స్ సౌకర్యాలను విస్తరించి, ప్రైవేట్ అంబులెన్స్‌ల దోపిడీని అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సూపరింటెండెంట్ డా. రాంబాబు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో డా. రాజశేఖర్, డా. యాళ్ల వీరభద్రరావు, తాడి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

For a pure tomorrow..
జయహే

# మానసిక ఆరోగ్య అవగాహన వారోత్సవాలు 2026



## జీవితాంతం జగన్‌కు రుణపడి ఉంటాం

### వైఎస్ జగన్‌ను కలిసిన మాజీ జడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర కుటుంబం

### సుభద్ర సేవలను ప్రశంసించిన వైఎస్ జగన్

**ముంచంగిపుట్టు, జయ జయహే :**

తాము జీవితాంతం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి రుణపడి ఉంటామని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర తెలిపారు. బుధవారం తాడేపల్లిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని సుభద్ర, మూర్తి దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా జగన్ ను కలిశారు. ఈ సందర్భంగా సుభద్ర జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో జడ్పీ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు అప్పగించినందుకు ధన్యవాదాలు తెలిపారు. జగన్ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించేందుకు కృషి చేశానని పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి, జగన్‌ను ముఖ్యమంత్రిగా చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని సుభద్ర తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ జెండా ఎగిరేలా అందరూ ఐక్యంగా పనిచేస్తామని అన్నారు. సుభద్ర సేవలను ప్రశంసించిన జగన్ ఈ సందర్భంగా గత ఐదేళ్ల కాలంలో సుభద్ర విశ్వసనీయతతో, పారదర్శకంగా ప్రజాసేవ అందించారని జగన్ ప్రశంసించారు. నీతివంతమైన పాలన అందించేందుకు ఆమె నిరంతరం కృషి చేశారని పేర్కొన్నారు. ఇటువంటి నాయకులు, నాయకత్వం పార్టీకి అవసరమని అన్నారు. జగన్‌ను కలిసిన వారిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముంచంగిపుట్టు మండల అధ్యక్షుడు పాంగి పద్మారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు, సుభద్ర కుటుంబ సభ్యులు ఉన్నారు.

## యువత లక్ష్యసాధన- మానసిక ఆరోగ్యం ఎలా దోహదపడుతుంది??

### ఐదవ రోజు ప్రత్యేక శీర్షిక..

ఆరోగ్యవంతమైన శరీరంతో పాటు ఆరోగ్యవంతమైన మనసు ఉండాలి. అప్పుడే విజయంతో కూడిన భవిష్యత్తు ఉంటుంది. నేటితరం యువత సమాజంలో ప్రతిభకు కొదవలేదు. అవకాశాలకు కొదవలేదు. లక్ష్యాన్ని చేరే దారిలో పూర్తిగా ప్రయాణం చేయలేక మధ్యలో ఆగిపోతున్నారు ఎందువలన...??? కారణం మార్కులు కాదు, ధనము కాదు కేవలం మానసిక బలం లోపించడమే దీనికి ప్రధాన కారణం. సమాజంలో యువతరం బాగుంటేనే సమాజ అభివృద్ధి జరుగుతుంది. యువత ఎలా నడుచుకోవాలో తెలుసుకునే ప్రయత్నం చేయాలి. సక్రమమార్గంలో నడవకలేకపోతున్న యువత మానసిక క్రుంగుబాటుకు లోనయ్యి ఆత్మహత్యలు చేసుకోవాలని ఆలోచనలు ప్రేరేపితం చేసుకుంటున్నారు. సమాజంతో ఎందుకు పోటీపడాలి...?మనదైన ఆలోచనలు మనదైన జీవన వ్యవహార శైలి మరిచిపోయి విదేశీ వ్యామోహంతో ఆన్లైన్ ఆటలతో ప్రతినిత్యం ఆలోచనలు చేయడం మనసుకు ఎంతో గందరగోళం ను సృష్టిస్తున్నది. దీని అంతటికీ కారణం విపరీతమైన మితిమీరిన స్వేచ్ఛపూరిత పెంపక వైఖరులు. అంతర్జాల మాయ వలయం యొక్క ఛాయలు నేటి సమాజంలో యువతపై ఎక్కువ భారాన్ని మోపడము వలన ఆధునికరణ శాతం కన్నా మానసిక రుగ్మతల శాతం పెరుగుతున్నది. మనలో ఉన్న అనాశక్తి మనల్ని అపజయాలు వైపు నడిచేలా చేస్తుంది. అందుకని మనలో ఎప్పటికప్పుడు నూతన ఉత్తేజాన్ని కొత్త శక్తిని పెంచుకొని విజయ బాటలో అడుగులు వేయడానికి ఆలోచనలు చేయాలి. ఎప్పుడూ నవ్వుతూ ఉండడం భయాన్ని జయించే విధంగా ఉండడం. ఒత్తిడి కి గురయ్యే పరిస్థితిని అధికమించడం చేయాలి.

**నేటితరం యువత వైఫల్యాన్ని ఎలా ఎదుర్కోవాలి**

ప్రతిరోజు చాలా విషయాలలో మనసుకు ఎన్నో రకాలైన వైఫల్యాలు ఎదురవుతూ ఉంటాయి. అందుకని మనం దృఢంగా ఆలోచన చేసి వైఫల్యాన్ని ఎదుర్కొని ప్రతి నిత్యం విజయం కోసం పరితపిస్తూ ఉండాలి

"నీ మనసే నీకు స్వర్గం నీ మనసే నీకు నరకం మనసును జయించినవాడు ప్రపంచాన్ని"
- స్వామి వివేకానంద.
" ధైర్యమే జీవితం భయమే మరణం."
- స్వామి వివేకానంద.

లక్ష్యసాధనలో వైఫల్యాలు విజయానికి తొలిమెట్టుగా భావన చేసి అడుగులు వేయాలి ఎప్పుడైతే మన దిశ,దశను సక్రమంగా ఉంచుతూ ఆలోచనలు చేస్తామో అప్పుడే మనకు విజయం లభిస్తుందని గుర్తించగలగాలి. కొన్ని కొన్ని వైఫల్యాలు మనం జీవితంలో సర్వసాధారణం అని మనం అర్థం చేసుకున్నప్పుడు మన ఆలోచన విధానంలో మార్పు వస్తుంది. వైఫల్యం జరిగింది అంటే అది ఎందుకు జరిగింది అనే విషయాన్ని ఆలోచన చేయాలి. అందరికీ వైఫల్యం అనేది సాధారణ ప్రక్రియ అని తెలుసుకోవాలి. విషయాన్ని సానుకూల దృక్పథంతో ఆలోచన చేయాలి లక్ష్యం ఒక గమ్యం కాదు అది ఒక ప్రయాణం నిరంతరం సాగే ప్రక్రియ. లక్ష్యాలు సాధించడంలో వైఫల్యాలు వస్తూనే ఉంటాయి. లక్ష్యం పైన గురి ఎప్పుడు విడువకుండా ఉండాలి.




**యువత మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవలసిన లక్షణాలు**

1. కోపాన్ని బాధను అదుపులో ఉంచుకోవాలి.
2. ఆన్లైన్లో ఆటలు ఆడే ప్రక్రియను విడిచిపెట్టి పుస్తకాల లో ఉన్న విషయాలను తెలుసుకోవడానికి ఆసక్తి చూపాలి.
3. స్నేహితులతో ఆరుబయట ఆడుకోవాలి శరీరానికి మంచి వ్యాయామం మనసుకు మంచి ఉల్లాసం.
4. బంధుత్వాలకు, బంధువులకు ఎక్కువ సమయం కేటాయించడానికి ఎక్కువ ఆశక్తి చూపాలి.
5. వ్యక్తిగతమైన ఇష్టాలకు సంగీతం నృత్యం వంటి ఇతర కళలకు కళలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి.
6. మన మనసులో ఉన్న ప్రతికూల ఆలోచనలను పూర్తిగా విరమించు మించుకోవాలి.
7. ఖాళీ సమయం లో ధార్మిక అంశాలను తెలుసుకునే ప్రయత్నం చేయాలి.
8. పోటీ ప్రపంచం లో మనకంటూ ప్రత్యేక గుర్తింపు కు తగిన కృషి చేయాలి.
9. విజయము అనేది నిరంతర అన్వేషణలో లభిస్తుంది కానీ బలహీనం లో లభించదు అని తెలుసుకోవాలి.
10. యువత సరైన బాటలో ప్రయాణం చేస్తే ప్రపంచాన్ని విజయపథం లో ఉం.




రచన
ఏ. బాల సౌజన్యకుమారి,
తెలుగు ఆచార్యులు,
నంది అవార్డు గ్రహీత,
ఆధ్యాత్మిక వేత్త,ప్రవచనకర్త.

## ఇంధన స్వావలంబన దిశగా భారత్

(ప్రతాప్)

**భారత్ వేగంగా ఎదుగుతున్న ఆర్థిక శక్తిగా ప్రపంచ గుర్తింపు పొందుతున్నప్పటికీ, ఇంధన రంగంలో ఇంకా పూర్తి స్వావలంబన సాధించలేకపోతోంది. అభివృద్ధి, పారిశ్రామికీకరణ, రవాణా, పట్టణీకరణ కోసం అవసరమైన ఇంధనంలో గణనీయమైన భాగాన్ని విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ప్రపంచ మార్కెట్లలో ముడి చమురు ధరలు పెరిగినప్పుడల్లా భారత ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరగడం ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ. అందుకే నేడు దేశం ముందున్న ప్రధాన ప్రశ్న ఒకటే. ఇంధన అవసరాల కోసం విదేశాలపై ఆధారపడే పరిస్థితి నుంచి భారత్ ఎప్పుడు విముక్తి పొందుతుంది?**



ప్రస్తుతం భారత్ ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఇంధన వినియోగ దేశంగా ఉంది. దేశ ఆర్థిక వృద్ధి ఎంత వేగంగా పెరుగుతుందో, ఇంధన డిమాండ్ కూడా అదే స్థాయిలో పెరుగుతోంది. ఇలాంటి సమయంలో అంతర్జాతీయ మార్కెట్లలో ఏర్పడే అనిశ్చితులు దేశ ఆర్థిక స్థిరత్వంపై ప్రభావం చూపుతున్నాయి. చమురు ధరల పెరుగుదలతో ద్రవ్యోల్బణం పెరగడం, దిగుమతి బిల్లు అధికమవడం, విదేశీ మారక నిల్వలపై ఒత్తిడి పెరగడం వంటి పరిణామాలు తరచూ కనిపిస్తున్నాయి.

ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన సముద్ర మంథన్ మిషన్ ఇంధన స్వావలంబన దిశగా ఒక కీలక ముందడుగుగా చెప్పవచ్చు. ఈ మిషన్‌కు 2030-31 వరకు రూ. 84,084 కోట్ల భారీ కేటాయింపును ప్రతిపాదించారు. దీని ద్వారా లోతట్టు సముద్ర ప్రాంతాలు, అత్యంత లోతైన సముద్ర బేసిన్లలో హైడ్రోకార్బన్ అన్వేషణను విస్తరించనున్నారు. 600 మిలియన్ మెట్రిక్ టన్నుల ఆయిల్ ఈక్వివలెంట్‌కు పైగా పునరుద్ధరించగల నిల్వలను గుర్తించడం, వార్షిక దేశీయ ఉత్పత్తిని 80 మిలియన్ మెట్రిక్ టన్నుల ఆయిల్ ఈక్వివలెంట్ స్థాయికి పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నారు. అలాగే 60 అన్వేషణ బావుల తవ్వకాలకు రూ. 43,200 కోట్లు, భూకంప తరంగాల ఆధారిత సర్వేలు మరియు భూగర్భ విశ్లేషణలకు రూ. 28,534 కోట్లు కేటాయించాలని నిర్ణయించారు.

అయితే దేశీయ చమురు, సహజ వాయువు అన్వేషణ మాత్రమే సమస్యకు సంపూర్ణ పరిష్కారం కాదు. ప్రపంచం ప్రస్తుతం పునరుత్పాదక ఇంధన వనరుల వైపు వేగంగా అడుగులు వేస్తోంది. సౌరశక్తి, పవనశక్తి, హరిత హైడ్రోజన్, జీవ ఇంధనాల రంగాల్లో భారత్ ఇప్పటికే గణనీయమైన పురోగతి సాధించింది. అయినప్పటికీ దేశ భవిష్యత్ ఇంధన అవసరాలను దృష్టిలో ఉంచుకుంటే ఈ రంగాల్లో మరింత భారీ పెట్టుబడులు, పరిశోధనలు, సాంకేతిక ఆవిష్కరణలు అవసరం.

ఇంధన స్వావలంబన అంటే కేవలం ఎక్కువ చమురు ఉత్పత్తి చేయడం కాదు. ఇంధన సామర్థ్యాన్ని పెంచడం, విద్యుత్ పొదుపును ప్రోత్సహించడం, విద్యుత్ వాహనాల వినియోగాన్ని విస్తరించడం, స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడం, ప్రత్యామ్నాయ ఇంధన వనరులను బలోపేతం చేయడం కూడా అంతే అవసరం. ఈ అంశాలన్నింటినీ సమన్వయం చేసే సమగ్ర జాతీయ ఇంధన విధానం మాత్రమే దేశాన్ని దిగుమతుల బంధనం నుంచి బయటపడేయగలదు.

ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న భారత్, ఇంధన రంగంలోనూ ఆత్మనిర్భరత సాధించాల్సిందే. విదేశీ చమురుపై ఆధారపడే దేశం ఆర్థికంగా సంపూర్ణ స్వేచ్ఛను అనుభవించలేదు. సముద్ర మంథన్ మిషన్ ఆశాజనక ఆరంభమే. అయితే దేశీయ అన్వేషణ, పునరుత్పాదక ఇంధన విస్తరణ, సాంకేతిక ఆవిష్కరణలు, ఇంధన సామర్థ్య పెంపు అనే నాలుగు స్తంభాలపై భారత్ తన భవిష్యత్ ఇంధన వ్యూహాన్ని నిర్మించినప్పుడే నిజమైన ఇంధన స్వావలంబన సాధ్యమవుతుంది. అదే దేశ ఆర్థిక భద్రతకు, వ్యూహాత్మక స్వాతంత్ర్యానికి, సుస్థిర అభివృద్ధికి బలమైన పునాది కానుంది



## దేశంలోనే అతిపెద్ద స్కాం.. ఓటు చోరీ

### బ్యాలెట్ పేపర్‌తోనే ఎన్నికలు నిర్వహించాలి

### మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్

**విశాఖపట్నం, అక్టోబర్ 7, జయ జయహే**

దేశంలోనే అతిపెద్ద స్కాం ఓటు చోరీ అని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్‌కుమార్ ఆరోపించారు. ఎన్నికల నిర్వహణలో ఈవీఎంల వినియోగంపై తీవ్ర అనుమానాలు ఉన్నాయని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇకపై ఎన్నికలను బ్యాలెట్ పేపర్ ద్వారానే నిర్వహించాలని డిమాండ్ చేశారు. బుధవారం ఆశీల్మెట్టలోని పార్టీ కార్యాలయంలో క్రిస్టియన్ మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బొల్లవరపు జాన్ వెస్లీ, దక్షిణ నియోజకవర్గ పార్టీ నాయకులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో వాసుపల్లి మాట్లాడారు. ఎన్నికల ప్రక్రియలో సాంకేతికతను దుర్వినియోగం చేస్తున్నారనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని అన్నారు. ఈవీఎంలకు బదులుగా బ్యాలెట్ పేపర్ విధానాన్ని అనేక దేశాలు అనుసరిస్తున్నాయని పేర్కొన్నారు. 2024 ఎన్నికలకు సంబంధించిన ఫారం-20, ఫారం-17సీ తదితర ఎన్నికల పత్రాల విషయంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారంటూ వాసుపల్లి ఆరోపించారు. పోలింగ్ శాతంలోనూ అనుమానాస్పద మార్పులు చోటుచేసుకున్నాయని, మొదట ప్రకటించిన పోలింగ్ శాతానికి, అనంతరం వెల్లడించిన శాతానికి భారీ వ్యత్యాసం ఉందని అన్నారు. అర్ధరాత్రి సమయంలోనూ అసాధారణ రీతిలో ఓట్లు నమోదైనట్లు పేర్కొంటూ ఎన్నికల ప్రక్రియపై ప్రశ్నలు లేవనెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికలకు కూడా ఈవీఎంలను వినియోగించాలనే ఆలోచనను వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. "ఈవీఎంలు వద్దు.. బ్యాలెట్ పేపర్ ముద్దు" అన్నది వైఎస్సార్‌సీపీ నినాదమని తెలిపారు. ఓటర్ల జాబితా నుంచి పెద్ద సంఖ్యలో ఓట్లు తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఓటు అనేది ప్రజాస్వామ్యానికి ప్రాణాధారమని, దాని విషయంలో ఎలాంటి అనుమానాలకు తావులేని విధంగా ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. ఈవీఎంలపై ఉన్న అనుమానాలను నివృత్తి చేయడంతో పాటు, పారదర్శకత కోసం బ్యాలెట్ పేపర్ విధానాన్ని అమలు చేయాలని వాసుపల్లి గణేష్‌కుమార్ డిమాండ్ చేశారు. తమ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ, వార్డు స్థాయిలో ఈ అంశంపై నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి లింగం శ్రీను, మాజీ కార్పొరేటర్లు తోట పద్మావతి, బిపిన్‌కుమార్ జైన్, కోడిగుడ్ల పూర్ణిమ శ్రీధర్, వివిధ వార్డుల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బైక్ చోరి నిందితుని పట్టుకున్న పోలీసులు

**అనకాపల్లి జయ జయహే**




అనకాపల్లి పట్టణ పరిధిలో జరిగిన ద్విచక్ర వాహన చోరీ కేసును అనకాపల్లి టౌన్ పోలీసులు చాకచక్యంగా చేదించారు ఈ కేసుకు సంబంధించి ఇద్దరు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి చోరీకి గురైన రాయల్ ఎన్ఫీల్డ్ మోటారుసైకిలను స్వాధీనం చేసుకోవడం జరిగింది జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు అనకాపల్లి టౌన్ సిఐ జి ప్రేమ్ కుమార్ పర్యవేక్షణలో ఎస్సై వెంకటేశ్వరరావు మరియు వారి సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి చర్యలు చేపట్టారు సిద్ధాంతపు హరీష్ (హనోక్)24 )సంవత్సరాలు ఏలూరు తెంగళ్ళమూడి పుష్ప లీల నగర్ కి చెందిన కూలి పని చేసుకుని బతుకుతూ ఉంటాడు మరొక వ్యక్తి  పెద్ద సింగ్ రేవంత్( సాయి )22 సంవత్సరాల వంట మాస్టర్ నామవరం గ్రామం సాటిలైట్ సిటీ రాజమండ్రి రూరల్ ప్రాంతానికి చెందిన వీరు ఇరువురు  జలషాలకు మద్యం ధూమపానం వంటి పలు దు ర అలవాట్లకు బానిసై ఇందులో నిందితుడు అయిన సిద్ధాంతపు హరీష్ తల్లిదండ్రులు చిన్నతనంలోనే మ-రణించడంతో తణుకులోని బంధువులు వద్ద పెరగడం జరిగింది కొంతకాలానికి రాజమండ్రి పరిధిలోని నామవరం గ్రామానికి చేరుకుని టైల్స్ కంపెనీలో పనిచేసేవాడు ఆ సమయంలో జలసాలు మద్యం వంటి అలవాట్లు నేర్చుకుని అదే ప్రాంతానికి చెందిన రెండవ నిందితుడు పెద్ద సింగ్ రేవంత్ తో పరిచయం ఏర్పడడంతో తమ జలసాల కోసం డబ్బు సంపాదించేది ఇద్దరూ కలిసి దొంగతనాలకు అలవాటు పడి బైకు దొంగతనాలు చేయాలని ఒక పథకం వేయడం జరిగింది వీరు గతంలో కూడా రాజమండ్రి ఏలూరు తొండంగి అన్నవరం పరిధిలో దొంగతనాలకు పాల్పడి ఉన్నారు ఇదే క్రమంలో సెప్టెంబర్ 21వ తేదీ అనకాపల్లి పట్టణం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వెనుక పార్క్ చేసి ఉన్న ఏపీ 39-శ్ 5309 నంబర్ గల క్రోమ్ రెడ్ రాయల్ ఎన్ఫీల్డ్ బుల్లెట్ వాహనాన్ని దొంగలించి వీరిద్దరూ పరారయ్యారు దీనిపై బాధితుడు వేగి అజయ్ కుమార్ పోలీసులుకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనకాపల్లి టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది దర్యాప్తుల భాగంగా రాజమండ్రి ఏలూరులో ప్రత్యేక హోలీ బృందాలతో గాలింపులు చేపట్టి బుధవారం ఏడో తేదీ అందిన విశ్వసనీయ సమాచారం మేరకు అనకాపల్లి పట్టణంలోని కొత్తూరు జంక్షన్ వద్ద ఈ నిందితులు పట్టుబడడం జరిగింది మధ్యవర్తుల సమక్షంలో వారిని అదుపులోకి తీసుకుని దొంగిలించబడిన బైకును స్వాధీనం చేసుకుని వీరిని రిమాండ్ నిమిత్తం అనకాపల్లి సబ్ జైలుకు తరలించడం జరిగింది . ఈ కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేపట్టిన నిందితులను పట్టుకుని చోరీ సొత్తును రికవరీ చేయడంలో చురుగ్గా వ్యవహరించిన అనకాపల్లి టౌన్ ఎస్ఐ ఏ వెంకటేశ్వరరావు కానిస్టేబుల్ ఎం సముద్రం ఆర్ పి నాయుడు లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి వారిని ప్రశంసించడం జరిగింది .



## రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన భవన నిర్మాణ కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**ముంచంగిపుట్టు, జయ జయహే**

మండలంలోని జర్రెల పంచాయతీ కేంద్రానికి చెందిన తాపీ మేస్త్రి బోల్ దాస్ ఇటీవల కొండపడ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. ఈ నేపథ్యంలో బుధవారం రమాబాయి వెల్ఫేర్ అసోసియేషన్ భవన నిర్మాణ కార్మికుల సంఘం ప్రతినిధులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి, అధైర్యపడవద్దని, అన్ని విధాలుగా అండగా ఉంటామని సంఘం నాయకులు భరోసా ఇచ్చారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.భవన నిర్మాణ కార్మికులు విధిగా సంఘంలో సభ్యత్వం తీసుకోవాలని వారు కోరారు. సంఘంలో సభ్యులుగా ఉన్న ప్రతి ఒక్కరికీ కష్టసమయంలో అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు పి. రవికుమార్, కార్యదర్శి ఎం. ప్రమోద్ పడాల్, ప్రతినిధులు వి. నాగరాజు, టి. రామ్మూర్తి, కె. పిత్ బాస్, ఎస్. పరశురాం, ఎన్. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా పారిజాతగిరి పవిత్రోత్సవాలు

**మూడో రోజు పవిత్ర సమర్పణ**

**హుండీ ఆదాయం రూ 17.26 లక్షలు**

**జంగారెడ్డిగూడెం -జయ జయహే**

స్థానిక ప్రసిద్ధి గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న పవిత్రోత్సవాలలో మూడవరోజు ఉదయం విశ్వక్సేన పూజతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. పుణ్యాహవచనం అనంతరం స్వామివారిధృవ మూర్తికి, శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాస ఉత్సవమూర్తులకు విశేష నవ కలశ స్నపనము నిర్వహించారు.

తరువాత యాగశాలలో ప్రత్యేక హోమ కార్యక్రమాల అనంతరం స్వామివారి ఆలయంలోని సమస్త దేవతామూర్తులను పవిత్రమాలలతో అలంకరించి మంగళా శాసనము తీర్థ ప్రసాద గోష్టి తదితర కార్యక్రమాలనుజరిపించారు. శ్రీ వైఖానస ఆగమ యుక్తంగా పానంగిపల్లి సత్య పవన్ ఆచార్యులు, ఆలయ ప్రధాన అర్చకుడు నల్లూరు రవికుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలోఈ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.కాగా పూజా కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ అల్లూరి రామకృష్ణ, వీర రాఘవరావు శర్మ, కన్నా కృష్ణ, ఒడిగ ల కుమారి, అభివృద్ధి కమిటీ సభ్యులు దండు ధనరాజు ,వాసవి సాయి నగేష్ తదితరులు పాల్గొన్నారని కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు తెలియజేశారు.

**హుండీ ఆదాయం లెక్కింపు**

ఎండో మెంట్ ఇన్స్ పెక్టర్ జి పవన్ కుమార్ ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అల్లూరి రామకృష్ణ ఆలయ కార్య నిర్వహణ అధికారి మానికల రాంబాబు పర్యవేక్షణలో హుండీ ఆదాయం లెక్కింపు జరిగింది 90 రోజులు గానురూ 17 26, 166/-ఆదాయం హుండీ లు ద్వారా సమకూరింది.




## ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలకు నాంది

**రాజమహేంద్రవరం: జయ జయహే అక్టోబర్ 8:**

ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలకు నాందిగా రాజమహేంద్రవరంలో బుధవారం 'స్పేస్ వాక్' నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాల నుంచి శ్రీ వేంకటేశ్వర ఆనం కళాకేంద్రం వరకు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. రామచంద్ర, ఆర్ఎంఈఈ మదర్స అలీ జెండా ఊపి స్పేస్ వాక్ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామచంద్ర మాట్లాడుతూ.. విద్యార్థుల్లో అంతరిక్ష విజ్ఞానం, శాస్త్ర సాంకేతిక రంగాలపై అవగాహన పెంచేందుకు ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు దోహదపడతాయని తెలిపారు. ఈ నెల 8, 9 తేదీల్లో శ్రీ వేంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో ఇస్రో ఆధ్వర్యంలో ప్రత్యేక అంతరిక్ష ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాకెట్లు, అంతరిక్ష పరిశోధనలకు సంబంధించిన పరికరాలు, నమూనాలను ప్రదర్శించనున్నట్లు పేర్కొన్నారు.విద్యార్థులు, యువతతో పాటు ప్రజలు కూడా ప్రదర్శనను సందర్శించి అంతరిక్ష విజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఇస్రో శాస్త్రవేత్తలు, విద్యార్థులు, అధ్యాపకులు, ప్రజలు పాల్గొన్నారు.



## నూకంబిక నవరాత్రి ఉత్సవాల పాంప్లెట్ విడుదల చేసిన ఎమ్మెల్యే కొణతాల

**అనకాపల్లి జయ జయహే**

ఉత్తరాంధ్ర ఇలవేల్పు ఆరాధ్య దైవమైన శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం దసరా నవరాత్రాలు ఉత్సవాల పాంప్లెట్ మాజీ మంత్రి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నాయకులు పీల గోవింద సత్యనారాయణ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర డి సి ఎం ఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ దేవాదాయ శాఖ జిల్లా అధికారి కే సుధారాణి నూకంబిక దేవస్థానం చైర్మన్ గొల్ల బాబు పాలకవర్గ సభ్యులు ఈ పాంప్లెట్ ఆవిష్కరించడం జరిగింది కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ దసరా నవరాత్రి ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించాలని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని సంస్కృత కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని దేవాలయ ప్రాంగణం వద్ద మెరు మెట్లు గొలిపే ఆకర్షణీమైన లైటింగ్ తో దేదేపి మానంగా ఉండేలా చూడాలని అలాగే దేవాలయానికి వచ్చే భక్తులకు త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని ఆయన కోరడం జరిగింది ఈ సందర్భంగా దేవస్థానం సిబ్బందికి పాలకవర్గ సభ్యులకు ఆయన పలు సూచనలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ వై శ్రీధర్ ధర్మకర్త మండలి తదితరులు పాల్గొన్నారు



## మునిపల్లిలో ఘనంగా గర్భిణులకు సీమంతం

**బీజేపీ సభ్యులు, జిల్లా కన్స్యూమర్ ఫోరం రైట్స్ కోశాధికారి.మొక్కరాల సుదీప్..**

**నిడదవోలు జయ జయహే ప్రతినిధి:**

తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం మునిపల్లి గ్రామంలోని 9, 10వ అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణులకు సీమంతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు, ఆయాలను శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమానికి బీజేపీ సభ్యులు, జిల్లా కన్స్యూమర్ ఫోరం రైట్స్ కోశాధికారి మొక్కరాల సుదీప్ చీరలు, శాలువాలను సమకూర్చారు. కార్యక్రమంలో మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు మన్నెం సంధ్యారాణి, బీజేపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు తోరం జయశ్రీనివాస్, ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.గర్భిణులకు సీమంతం నిర్వహించడంతో పాటు అంగన్వాడీ టీచర్లు, ఆయాలను సన్మానించిన దాత మొక్కరాల సుదీప్ను అంగన్వాడీ సిబ్బంది, కూటమి నాయకులు అభినందించారు.




## కాంట్రాక్టు వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులకు రెగ్యులరైజేషన్ చేయాలి

**అరకులోయ: అక్టోబర్07. జయ జయహే.**

అరకు వేలి ఏరియా ఆసుపత్రి ఎదుట వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు, పారామెడికల్ సిబ్బంది తమ డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరవధిక సమ్మెకు సూజతసల్మాన్ మద్దతు తెలిపారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఏళ్ల తరబడి వైద్య ఆరోగ్యశాఖలో కీలకమైన సేవలు అందిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను ఇప్పటికైనా రెగ్యులర్ చేయాలని ఆయన అన్నారు. రెగ్యులరైజేషన్ జరిగే వరకు100 శాతం గ్రాస్ వేతనం చెల్లించడం ప్రభుత్వ అప్పటివరకు వంద శాతం గ్రాస్ వేతనంబాధ్యత అని స్పష్టం చేశారు., అల్లూరి సీతారామరాజు జిల్లాలో సుమారు 450 మంది కాంట్రాక్టు ఉద్యోగులు సేవలందిస్తున్నారని తెలిపారు. స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, పారామెడికల్ సిబ్బంది చాలాకాలంగా తక్కువ వేతనాలతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు.కాంట్రాక్టు ఉద్యోగులకు హెల్త్ కార్డులు, ఇపిఎఫ్ సౌకర్యాలు, రిక్వెస్ట్ మ్యూచువల్ ట్రాన్స్ఫర్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ఉద్యోగి మరణిస్తే వారి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్గ్రేషియా అందించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు.తమ న్యాయమైన హక్కుల కోసం ప్రశ్నిస్తున్న ఉద్యోగులను టెర్మినేషన్ పేరుతో భయభ్రాంతులకు గురిచేయడం సరికాదని సూజత అన్నారు. ఉద్యోగ భద్రత లేకుండా సంవత్సరాల తరబడి సేవలు చేయిస్తున్న కాంట్రాక్టు విధానంపై ప్రభుత్వం పునరాలోచించాల్సిన అవసరం ఉందన్నారు.కాంట్రాక్టు ఉద్యోగుల ప్రధాన డిమాండ్ వైద్య ఆరోగ్యశాఖ కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించి, సమ్మెను ముగిసేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో పాంగి.నాగేశ్వరావు ల్యాబ్ టైక్నిసియన్ బి.పావని పార్మాసిస్ట్ పి.అప్పలరాజు ఎస్. రాంబాబు బుజ్జి ఉమాదేవి జి. రత్నకుమారి ఎన్. పుష్పావతి ఏ.రవి ప్రకాష్ ఎస్.సింహాద్రి కె.జానీబాబు బి.సోమేశ్ కె.సుబ్బలక్ష్మి కె.సంధ్యారాణి సుందరి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## అంగరంగ వైభవంగా జరిగిన గౌరీ పరమేశ్వరుల పుట్టుక మహోత్సవ వేడుక

**అనకాపల్లి జయ జయహే**

అనకాపల్లి నియోజకవర్గం కసింకోట మండలం జమ్మాధులపాలెం గ్రామంలో బుధవారం అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ గౌరీ పరమేశ్వరుల పుట్టుక మహోత్సవ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి భీమరిశెట్టి రామ్కి తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ శాసనసభ్యులు రాష్ట్ర అర్బన్ ఫైనాన్సు అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పీల గోవింద సత్యనారాయణ ఆలయ ధర్మకర్తలు కూటమి నాయకులు తదితరులు ఈ ఉత్సవాల్లో పాల్గొనడం జరిగింది ఉత్సవ కమిటీ సభ్యులు వీరు ఇరువురిని ఘనంగా స్వాగతం పలకడం జరిగింది . అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పరిపాలన బడుగు బలహీన వర్గాలకు ప్రజలకు మంచి చేయాలని పలు అభివృద్ధి కార్యక్రమాలు ఇంకా బాగా చేయాలని గ్రామాల్లో ఉన్న పలు అభివృద్ధి కార్యక్రమాలు తక్షణం పూనుకొని చర్యలు చేపట్టాలని నాయకులను కోరడం జరిగింది అందుకు తెలుగుదేశం జనసేన నాయకులు గ్రామస్తులకుఆ గ్రామాల్లో ఉన్న చేపట్టవలసిన అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని వారు గ్రామస్తులు కు అక్కడ నాయకులకు హామీ ఇవ్వడం జరిగింది గౌరీ పరమేశ్వరుల పాలకవర్గ సభ్యులు జనసేన నాయకులు రామ్కి తెలుగుదేశం పార్టీ నాయకులు గోవింద కు గౌరీ పరమేశ్వరుల దర్శన అనంతరం తీర్థ ప్రసాదములు అందించే వారిని ఘనంగా సత్కరించడం జరిగింది

For a pure tomorrow.. జయహే

# సేవ జ్యోతి యాత్ర సక్సెస్






### మోదీ 25 ఏళ్ల సేవ ప్రస్థానం దేశానికి స్ఫూర్తిదాయకం

### మఠం శాంతకుమారి

**పాడేరు (జయ జయహే)**

ప్రధాని నరేంద్ర మోడీ 25 ఏళ్ల సేవా ప్రస్థానాన్ని పురస్కరించుకొని అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో బుధవారం నిర్వహించిన సేవా జ్యోతి యాత్ర, వికసిత్ భారత్ సంకల్ప సభ విజయవంతమైంది. గిరిజనులు ఇలవేల్పు శ్రీ పాడేరు మోదకొండమ్మ ఆలయం వద్ద నుంచి పాడేరు మెడికల్ కళాశాల వరకు సేవా జ్యోతి యాత్ర అత్యంత విజయవంతంగా నిర్వహించారు. బిజెపి అల్లూరి సీతారామరాజు జిల్లా బీజేవైఎం అధ్యక్షులు గోపాల పాత్రుడు ఆధ్వర్యంలో జిల్లా పార్టీ అధ్యక్షులు మఠం శాంత కుమారి సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున భారతీయ జనతా పార్టీ శ్రేణులు, గిరిజన ప్రజలు హాజరయ్యారు. అనంతరం వికసిత్ భారత్ సంకల్ప సభను నిర్వహించారు. బీజేవైఎం ఇన్చార్జ్ సతీష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మఠం శాంత కుమారి మాట్లాడుతూ నరేంద్ర మోడీ 25 ఏళ్ల సేవా ప్రస్థానం దేశానికి ఆదర్శం అన్నారు. ప్రపంచ దేశాల్లో భారత్ ను అగ్రగామిగా నిలపాలన్న ఆయన ఆకాంక్ష అభినందనీయమన్నారు. సబ్ కా సాత్ - సబ్ కా వికాస్ - సబ్ కా విశ్వాస్ - సబ్ కా ప్రయోగ్ అనే సంకల్పంతో ఆత్మ నిర్భర్ భారత్- వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా సాగుతున్న నరేంద్ర మోడీ ప్రయాణంలో దేశంలోని ప్రతి రంగంలో పరివర్తన వచ్చిందన్నారు. సామాన్య జీవితాల్లో మార్పులు కనిపించాయన్నారు. గిరిజన ప్రాంతంలో ఆర్థిక పరిపుష్టి ఆదివాసీలకు చేరిందంటే అది నరేంద్ర మోడీ తీసుకొచ్చిన సంస్కరణలే కారణమన్నారు. ఆయన ఆదివాసీలకు . గిరిజన ప్రాంత ప్రజలు ఎప్పటినుంచో ఎదుర్కొంటున్న వైద్య సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన వ్యక్తి నరేంద్ర మోడీ అన్నారు. ఈ రోజు పాడేరు మెడికల్ కళాశాలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతో మాత్రమే ఇప్పటివరకు నిర్మాణం జరిగిందన్న విషయం ప్రజలు గమనించాలన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సినటువంటి వాటాను చెల్లించకుండా కళాశాల నిర్మాణాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. గిరిజన ప్రాంతం మహిళల్లో వెలుగుల నింపాలని ప్రత్యేక పథకాలను రూపొందించారన్నారు.. గిరిజన ప్రాంతంలో ఎన్నడూ చూడని అభివృద్ధి ఈరోజు చూడగలుగుతున్నాం అంటే అది నరేంద్ర మోడీ సహకారంతోనన్న విషయం ప్రజలు గుర్తించాలన్నారు. ఈ స్థాయిలో ఎప్పుడైనా అభివృద్ధి జరిగిందా? అన్నది మీరంతా ఆలోచించాలన్నారు. భారతదేశాన్ని ప్రపంచ దేశాలలో అగ్రస్థానంలో నిలపాలన్న నరేంద్ర మోడీ ఆకాంక్షలకు అనుగుణంగా మనమంతా సహకారం అందించాలని సందర్భంగా పిలుపునిచ్చారు.

## అనకాపల్లి సంతబైలు స్థలాన్ని తక్షణమే స్వాధీనం చేసుకోవాలి

### సిపిఎం డిమాండ్

**అనకాపల్లి జయ జయహే**



అనకాపల్లి పట్టణంలోని నూకాంబిక ఆలయానికి వెళ్లే మార్గంలో ఉన్న గవరపాలెం ఆదివారం సంతబయలు 1:86 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని తక్షణమే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సిపిఎం అనకాపల్లి మండల కమిటీ కన్వీనర్ గంటా శ్రీరాం డిమాండ్ చేశారు సుమారు 40 కోట్లకు పైగా విలువైన ఈ స్థలాన్ని కొందరు వ్యక్తులు అనాధికారికంగా వినియోగించుకుంటూ చిరు వ్యాపారల వద్ద నుంచి అక్రమ ఆసీలు పేరుతో భారీగా వసూలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి దీనిపై సమగ్ర విచారణ జరపాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు స్థలం తాత్కాలిక సభ్యులు ఏర్పాటు చేసి చికెన్ మటన్ తదితర దుకాణాలు నిర్వహిస్తూ ఒక్కొక్క దుకాణం నుంచి వారానికి సుమారు 4000 రూపాయల వరకు వసూలు చేస్తున్నారని ప్రతి ఆదివారం జరిగే సంతులో రసీదులు ఇవ్వకుండా లేకుండా నగదు వసూలు జరుగుతున్నాయని సిపిఎం పేర్కొంది ఈ విధంగా కొన్ని ఏళ్లుగా లక్షలాది రూపాయలు వసూలు అవుతున్నప్పటికీ మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని మునిసిపల్ రికార్డుల సంత బయలు పేరుతో అసెస్మెంట్ ఉండటం ఆస్తి పన్ను చెల్లిస్తున్నప్పటికీ ఆశీలు వసూలుకు ఎలాంటి అనుమతులు లేవని అధికారులు చెబుతున్న పరిస్థితి పై పూర్తిస్థాయి విచారణ జరపాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేస్తున్నారు ప్రభుత్వ స్థలాన్ని తక్షణమే స్వాధీనం చేసుకుని మున్సిపల్ ఆధీనంలోకి తీసుకోవాలని అక్రమంగా ఆసీలు వస్తువులు చేస్తున్న వారిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవడంతో పాటు ఇప్పటివరకు వసూలు అయిన మొత్తాలపై ఆడిట్ నిర్వహించి ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని రికవరీ చేయాలని సిపిఎం అనకాపల్లి మండల కమిటీ డిమాండ్ చేస్తున్నది



## రూ. 20 లక్షలతో రాంపురంలో సీసీ రోడ్డు

### శంకుస్థాపన చేసిన రెడ్డి నారాయణ రావు

**పెందుర్తి, అక్టోబర్ 7, జయ జయహే**

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నం జిల్లా పెందుర్తి నియోజకవర్గం, పెందుర్తి మండలం రామపురం గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎన్టీఆర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు విశాఖపట్నం మాజీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ రెడ్డి నారాయణరావు శంకుస్థాపన చేశారు. పల్లె పండుగ 3.0 కింద రామపురం గ్రామానికి మొత్తం రూ.20 లక్షల విలువైన అభివృద్ధి పనులు మంజూరయ్యాయి. ఈ నిధులతో గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఇందులో భాగంగా ఎన్టీఆర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రోడ్ల నిర్మాణం పూర్తయితే కాలనీవాసులకు రాకపోకల్లో ఇబ్బందులు తగ్గడంతో పాటు గ్రామంలో మౌలిక సదుపాయాలు మెరుగుపడనున్నాయి. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు వెన్నెల సన్యాసినాయుడు, కుచ్చు కన్నయ్య, దొడ్డి శ్రీధర్, అన్నంరెడ్డి బంగారు నాయుడు, అన్నంరెడ్డి బంగారయ్య, భూమిరెడ్డి వెంకటరమణ, యాదల రమేష్, అజయ్, ఫీల్డ్ అసిస్టెంట్ సంధ్య, ఎన్టీఆర్ కాలనీ వాసులు, టీడీపీ కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కొండయ్యవలస రామాలయం వద్ద స్వచ్ఛభారత్

### సామాజిక బాధ్యతను చాటిన శ్రీ సత్యసాయి భక్తులు

**కొండయ్యవలస, అక్టోబర్ 7, జయ జయహే**



: భగవాన్ శ్రీ సత్యసాయి బాబా దివ్య అనుగ్రహ ఆశీస్సులతో స్వామివారి పుట్టినరోజు వేడుకల్లో భాగంగా నిర్వహిస్తున్న నిత్య నగర సంకీర్తన మహాయజ్ఞం బుధవారం కొండయ్యవలసలోని విందుల వరహాలు, రామతులసిబాయ్ దంపతుల నివాసం వద్ద భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక కోఆర్డినేటర్ కేఎస్ఎన్ రాజు, ఏడీసీ చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో గణేష్ భజన ఆలపించడం ఎంతో ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందన్నారు. పుట్టపర్తిలో స్వామివారి సన్నిధిలో ఉన్న అనుభూతి కలిగిందని పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి బాబా 101వ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా 67వ రోజు నిర్వహించిన నిత్య నగర సంకీర్తనలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగంగా కొండయ్యవలస గ్రామ ఆరాధ్యదైవం శ్రీరాముని రామాలయ ప్రాంగణంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రామాలయ ప్రాంగణంలో పేరుకుపోయిన చెత్తను తొలగించడంతో పాటు పిచ్చి మొక్కలు, ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి గోనె సంచుల్లో నింపి పరిసరాలను పరిశుభ్రం చేశారు. పరిశుభ్రత అనేది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించి తమ పరిసరాలను స్వచ్ఛంగా ఉంచాలని ఈ సందర్భంగా సాయి భక్తులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి ప్రతినిధులు జీ. రామకృష్ణ, డి. సన్యాసిరాజు, ఎస్.కేఆర్కే రాజు, గుదే శుశీల, గజేంద్ర, కడిమి హనుమంతరావు, సాయన సన్యాసిరావు, కట్ట పైడ్రాజు, పి. గోవిందరావు, బొండా ఈశ్వరరావు, విందుల పైడినాయుడు, విందుల రామారావు, కర్రి అప్పలనరసమ్మ, కొల్లి జయ, విందుల వెంకటరమణమ్మతో పాటు అధిక సంఖ్యలో శ్రీ సత్యసాయి భక్తులు పాల్గొన్నారు.



## న్యాయవాదుల రక్షణకు, సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం-

### మంత్రి ఫరూక్ స్పష్టీకరణ

**అమరావతి,అక్టోబరు 07 (జయ జయహే )**

రాష్ట్రంలోని న్యాయవాదుల రక్షణకు, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని న్యాయ, మైనారిటీ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. బుధవారం వెలగపూడి సచివాలయం మూడవ బ్లాక్ లోని పేషీ కార్యాలయంలో మంత్రి ఫరూక్ ను పశ్చిమ గోదావరి జిల్లా బార్ ఫెడరేషన్, ఒంగోలు బార్ అసోసియేషన్, హిందూ లాయర్స్ ఫోరం మరియు ఇతర లాయర్ల బృందాల సభ్యులు కలిశారు. న్యాయవాదుల రక్షణ బిల్లు, న్యాయమిత్ర, అడ్వొకేట్ వెల్ఫేర్ ఫండ్, హెల్త్ కార్డులు తదితర పథకాలను అమలు చేయాలని మంత్రికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల రక్షణ బిల్లు-2026( ఏపీ అడ్వకేట్స్ ప్రొటెక్షన్ బిల్ -2026)ను రూపొందించడానికి కూటమి ప్రభుత్వం ఇదివరకే కార్యాచరణ చర్యలకు ఉపక్రమించిన విషయాన్ని గుర్తు చేశారు. ముసాయిదాను వీలైనంత త్వరగా తయారు చేసే దిశగా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందన్నారు. త్వరలో ముసాయిదా బిల్లు ఆమోదం కోసం మంత్రి మండలి సమావేశం ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందని మంత్రి ఫరూక్ న్యాయవాదుల బృందంతో చెప్పారు. న్యాయవాదుల సంక్షేమానికి, రక్షణకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మరణించిన 1173 మంది న్యాయవాదుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 4 లక్షలు ప్రకారం మొత్తం రూ. 46.92 కోట్లు ఆర్థిక సాయం ను కూటమి ప్రభుత్వం విడుదల చేసిన విషయాన్ని మంత్రి ఫరూక్ గుర్తు చేశారు.

## పురోహితులు విధుల నిర్వహణకు ఏర్పాటు చేయాలి..

**రాజమహేంద్రవరం:(జయ జయహే )**

రాష్ట్రీయ బ్రాహ్మణ ఐక్యత జేఏసీ అధ్యక్షులు భమిడిపల్లి వెంకటరమణమూర్తి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసారు రానున్న పుష్కరాల్లో స్థానికంగా ఉంటున్నటువంటి పురోహితులు విధులు నిర్వహించుకోవడానికి వారికి తగిన స్థానాలు ఏర్పాటు చేయాలి అలాగే గోదావరిలో స్నానం చేసే విధంగా రేవులనీ శుభ్రపరచాలి, గోదావరిలో మురుగునీరు కలిసే విధానాన్ని తక్షణమే ఆపి దాన్ని మలిచే విధానాన్ని అధికారులు చూడాలి అని ఈ సభలో వెల్లడించారు గతంలో పుష్కరాల్లో బ్రాహ్మణులు పురోహితం చేసేవాళ్లు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఊరిలో ఉన్నటువంటి వారి కాక బయట నుంచి వచ్చిన పురోహితులు కూడా విధులు నిర్వహించుకోవడానికి అనేక ఇబ్బందులు పడ్డారు. ఆ దృష్టియా అధికారులు ముందుగా చొరవ చేసుకుని పుష్కరాలకి రెండు నెలల ముందే పరిష్కారం చేయాలని కోరారు. ఈ సమాజంలో స్థానిక బ్రాహ్మణ సంఘాలు పురోహితులు అందరూ పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా డాక్టర్ కవికొండల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు ముత్య సత్యనారాయణ, దుర్వాసుల సత్యనారాయణ,

రెండుచింతల వెంకట శ్రీనివాస్, జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు బివి రమణమూర్తి ప్రధాన కార్యదర్శి కోలగంటి రమేష్, ఉపాధ్యక్షులు భమిడిపాటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు పోలీసులకు కొత్త లోగో

### ఆవిష్కరించిన ఎస్పీ వకుల్ జిందాల్

### ప్రత్యేక గుర్తింపుతో పాటు ప్రజల్లో పోలీసు వ్యవస్థపై అవగాహన పెంపు



**గుంటూరు, అక్టోబర్ 7, జయ జయహే**




గుంటూరు జిల్లా పోలీసులకు ప్రత్యేక గుర్తింపును కల్పించేలా రూపొందించిన జిల్లా పోలీసు లోగోను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఎస్పీతో పాటు జిల్లాలోని ఆరు సబ్‌డివిజన్ల డీఎస్పీలు, మహిళా పోలీస్ డీఎస్పీ, సీసీఎస్ డీఎస్పీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ ఇకపై జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది ఈ లోగోను ధరించాలని సూచించారు. ప్రత్యేక లోగో ద్వారా గుంటూరు జిల్లా పోలీసులకు ప్రత్యేక గుర్తింపు లభించడంతో పాటు, ప్రజల్లో జిల్లా పోలీసు వ్యవస్థపై మరింత అవగాహన పెంపొందుతుందని తెలిపారు. గుంటూరు జిల్లాకు ప్రత్యేకమైన పోలీసు లోగోను ఆవిష్కరించడం ఆనందంగా ఉందని ఎస్పీతో పాటు డీఎస్పీలు పేర్కొన్నారు. జిల్లా పోలీసు వ్యవస్థకు ప్రత్యేక గుర్తింపుగా ఈ లోగో నిలుస్తుందని తెలిపారు.

# నాణ్యమైన శిక్షణతోనే మెరుగైన ఉపాధి






### శిక్షణ సర్టిఫికెట్‌కే పరిమితం కాకూడదు

### సీడాప్ ఆధ్వర్యంలో ఘనంగా డీడీయూజీకేవై 2.0 వర్క్‌షాప్

**విజయవాడ, అక్టోబర్ 7: జయ జయహే**

గ్రామీణ యువతకు నైపుణ్య శిక్షణ అందించి స్థిరమైన ఉపాధి కల్పించడమే దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన--2.0 లక్ష్యమని కేంద్ర, రాష్ట్ర అధికారులు స్పష్టం చేశారు. శిక్షణ నుంచి ఉపాధి, అనంతర పర్యవేక్షణ వరకు నాణ్యత, పారదర్శకత, సాంకేతికతకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు సూచించారు.కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖకు చెందిన సీడాప్ సహకారంతో బుధవారం విజయవాడలోని హయత్ ప్లేస్‌లో దక్షిణ ప్రాంతీయ వర్క్‌షాప్ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు తమిళనాడు, కేరళ, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా, పుదుచ్చేరి, అండమాన్--నికోబార్ దీవుల నుంచి 52 మంది అధికారులు, 80 మంది శిక్షణ అమలు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ ఎన్ ఆర్ టీ అధ్యక్షులు డా. రవి కుమార్ పి.వేమూరి మాట్లాడుతూ శిక్షణ కేవలం ధ్రువపత్రాలకే పరిమితం కాకుండా ఉద్యోగం, ఆదాయం, స్థిరమైన జీవనోపాధికి దోహదపడాలని అన్నారు.కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ చీఫ్ కంట్రోలర్ ఆఫ్ అకౌంట్స్,అఖిలేష్ ఝా మాట్లాడుతూ నాణ్యమైన శిక్షణ, మూల్యాంకనం, ఉపాధి ధ్రువీకరణ, అనంతర పర్యవేక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, శిక్షణ శాఖ డైరెక్టర్,జి. గణేష్ కుమార్, మాట్లాడుతూ .. డిజిటల్ విధానాలతో శిక్షణ, మూల్యాంకనం, ఉపాధి కల్పనను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. సీడాప్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి పాలడుగు నారాయణస్వామి మాట్లాడుతూ సీసీ కెమెరాల అనుసంధానం, మూడు దశల ఉపాధి ధ్రువీకరణ, క్యూఆర్ కోడ్ ఆధారిత అభ్యర్థుల సమీకరణ వంటి చర్యలపై వర్క్‌షాప్ లో వివరించారు. వర్క్‌షాప్‌లో అభ్యర్థుల ఎంపిక, శిక్షణ కేంద్రాల మౌలిక వసతులు, శిక్షణ, మూల్యాంకనం, ధ్రువీకరణ, ఉపాధి, అనంతర పర్యవేక్షణ, నిధుల విడుదలపై చర్చించారు. వివిధ రాష్ట్రాల ప్రతినిధులు తమ అనుభవాలు, సవాళ్లను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సీడాప్ కార్యనిర్వాహక సంచాలకులు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్యామ్ ప్రసాద్, రాష్ట్ర ప్రాజెక్ట్ మేనేజర్లు, జిల్లా ఉద్యోగ నిర్వాహకులు పాల్గొన్నారు.



## తడి చెత్త పొడి చెత్తపై అవగాహన సదస్సు

**మాడుగుల, అక్టోబర్ 7 జయ జయహే,**

మాడుగుల మండలం అవరువాడ గ్రామంలో బుధవారం తడి చెత్త పొడి చెత్త సేకరణ మంచినీటి వినియోగం తదితర అంశాలపై అవగాహన సదస్సు(ఎక్స్పోజర్ విసిట్) నిర్వహించారు. జిల్లా గ్రామ పంచాయతీల అధికారి మంజులవాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాడుగుల మండలంలో గల సుమారు 80 మంది గ్రీన్ అంబాసిడర్ లు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో చెత్త నుంచి సంపద తయారీ విధానం పై ఆమె మాట్లాడుతూ చెత్త సేకరణ జరిగినప్పుడు తడిచేతను మాత్రమే తీసుకోవాలని, పొడి చెత్తను స్వచ్ఛ వాహనానికి అప్పగించాలని సూచించారు. అలాగే దసరా సందర్భంగా 5 కేజీలు పొడి చెత్త ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఒక లక్కీ కూపన్ అందించడం జరుగుతుందని ఈ విషయాన్ని గ్రామాల్లో ప్రచారం చేయాలని సూచించారు. అలాగే నీటి వినియోగంలో కూడా పొదుపు పాటించాలని అనవసరంగా నీరు వృధా చేయరాదని ప్రజలకు వివరించాలన్నారు. సంపద తయారీ కేంద్రాలు నిర్వహణ సక్రమంగా జరగాలని అధికారాలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓకే అప్పారావు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## ఏయూలో ఖాళీ సీట్లను స్పాట్ అడ్మిషన్లతో భర్తీ చేయాలి

### ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ సుంకరి రమణమూర్తి

**విశాఖపట్నం, అక్టోబర్ 7, జయ జయహే**

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో వివిధ యూజీ, పీజీ కోర్సుల్లో భర్తీ కాకుండా మిగిలిపోయిన సీట్లను స్పాట్ అడ్మిషన్ల ద్వారా భర్తీ చేయాలని ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ సుంకరి రమణమూర్తి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య రాంబాబును ఆయన ఛాంబర్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ సుంకరి రమణమూర్తి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వివిధ యూజీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్షల అనంతరం పలు దశల్లో కౌన్సెలింగ్ ప్రక్రియ పూర్తయిందన్నారు. అయితే కౌన్సెలింగ్, తుది విడత ఫీజు చెల్లింపుల అనంతరం ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఇంజినీరింగ్, ఫార్మా-డి, బీఫార్మసీ, వివిధ సాంకేతిక కోర్సులతో పాటు సైన్స్, ఆర్ట్స్, న్యాయ తదితర కోర్సుల్లో గణనీయమైన సంఖ్యలో సీట్లు ఖాళీగా మిగిలినట్లు తెలిపారు.గత రెండు సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న సీట్లను స్పాట్ అడ్మిషన్ల ద్వారా భర్తీ చేయకపోవడంతో ఒకవైపు ఉత్తరాంధ్ర విద్యార్థులు, మరోవైపు ఆంధ్ర విశ్వవిద్యాలయం నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందుబాటులో ఉన్న సీట్లు ఖాళీగా ఉండటంతో ఉన్నత విద్యను అభ్యసించాలనే ఆసక్తి ఉన్న అనేక మంది విద్యార్థులు ఏయూలో చదివే అవకాశాన్ని కోల్పోతున్నారని పేర్కొన్నారు.ఉత్తరాంధ్ర విద్యార్థులకు ఆంధ్ర విశ్వవిద్యాలయం ఒక విద్యా ప్రదాయినిగా నిలుస్తోందని, కౌన్సెలింగ్‌లో సీటు లభించకపోయినా, ఇతర కారణాలతో సీటు పొందలేకపోయినా ప్రస్తుతం ఖాళీగా ఉన్న సీట్లలో ప్రవేశం పొందేందుకు ఎంతోమంది విద్యార్థులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఖాళీ సీట్లను భర్తీ చేయకపోవడం వల్ల విశ్వవిద్యాలయానికి ఆర్థిక నష్టం వాటిల్లడంతో పాటు విద్యార్థులకు కూడా అన్యాయం జరుగుతోందన్నారు. విద్యార్థుల శ్రేయస్సుతో పాటు విశ్వవిద్యాలయ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఏయూ, ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా వివిధ యూజీ, పీజీ కోర్సుల్లో మిగిలిన ఖాళీ సీట్లను స్పాట్ అడ్మిషన్ల ద్వారా భర్తీ చేయాలని ఆయన కోరారు.

#### సానుకూలంగా స్పందించిన రిజిస్ట్రార్

వినతిని స్వీకరించిన ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య రాంబాబు సానుకూలంగా స్పందించారు. విశ్వవిద్యాలయంలో ఏయే కోర్సుల్లో ఎన్ని సీట్లు ఖాళీగా ఉన్నాయో పూర్తి వివరాలతో నివేదిక తెప్పించుకుని, ఏయూ ఉన్నతాధికారులతో చర్చిస్తామని తెలిపారు. ప్రభుత్వ అనుమతి, నిబంధనలకు అనుగుణంగా స్పాట్ అడ్మిషన్లు నిర్వహించే అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వీరభద్రరావు, డాక్టర్ దంతేశ్వర పట్నాయక్, ఏపీ స్టడీ సర్కిల్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కే. ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## ఉత్సాహంగా అంగన్వాడీ మాసోత్సవాలు

**దేవరాపల్లి, అక్టోబర్ 7, జయ జయహే**

మాత శిశు సంరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సిడిపిఓ లలిత కుమారి తెలిపారు. మండలంలోని ముసిడిపల్లి-2, బోయిల కింతాడ, తెనుగుపూడి, గరిసింగి అంగన్వాడీ కేంద్రాలలో బుధవారం అంగన్వాడీ ఉత్సవ్, పోషణ మాసోత్సవాలు ఘనంగా జరిగాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 25 సంవత్సరాల ప్రజాసేవ సందర్భంగా, సేవా సంకల్ప అభియాన్ లో భాగంగా, మహిళ శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ ఉత్సవం అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఉత్సవం ద్వారా పోషణ,మాతృ సంరక్షణ, టీకాలు సామాజిక సేవలకు సంబంధించిన, ప్రభుత్వ కార్యక్రమాలను అంగన్వాడి కేంద్రాలకు వచ్చే లబ్ది దారులకు అనుభవ రూపంలో తెలియజేశారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలో ఈ కార్యక్రమం మూడు రోజులపాటు తప్పనిసరిగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ సెంటర్లో ఉన్న ఒకటి, రెండు, మూడు అంగన్వాడీ కేంద్రాల్లో అంగన్వాడీ కార్యకర్త, ఆయా ఏ ఎన్ ఎంలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడి సూపర్వైజర్లు ఎన్. కళ్యాణి ఎం. రాములమ్మ, జి. ఆదిలక్ష్మి, అంగన్వాడీ మానిటరింగ్ కమిటీ తల్లులు, గర్భిణీలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## పుత్తేరిలో ఘనంగా పోషణ మాసోత్సవాలు

### పౌష్టికాహారంపై గర్భిణులు, బాలింతలకు అవగాహన

**బుచ్చినాయుడు కండ్రిగ, అక్టోబర్ 07, జయ జయహే**

బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని పుత్తేరి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ మాసోత్సవ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో పౌష్టికాహారం ప్రాధాన్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు.అంగన్‌వాడీ కేంద్రంలో పూలతో ముగ్గులు వేసి, చిన్నారులు, తల్లులకు అందించే పౌష్టికాహార పదార్థాలను ప్రదర్శనకు ఉంచారు. గర్భిణులు, బాలింతలు సమతుల్య ఆహారం తీసుకోవడంతో పాటు ఐరన్, విటమిన్లు అధికంగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవాలని అంగన్‌వాడీ కార్యకర్తలు సూచించారు.ల చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, తల్లులు, చిన్నారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి



రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న ఒక వ్యక్తి బుధవారం మృతి చెందినట్లు చోడవరం పోలీసులు తెలిపారు. వివరాలు పరిశీలిస్తే..చోడవరం మండలం గోవాడ మసీదు సమీపంలో ఈనెల మూడున ఉదయం 10:00 గంటలకు రోడ్డు ప్రమాదం జరిగింది. పాకలవారి వీధి, చోడవరం గ్రామానికి చెందిన పాకల వెంకట సూర్య విశ్వేశ్వర భద్రాచల రామ రాజారావు (53) తన ద్విచక్ర వాహనం ఏపీ 31 ఈ ఎన్ 3171పై చోడవరం నుంచి అనకాపల్లి ఆర్టీవో కార్యాలయానికి వెళ్తుండగా, మసీదు సమీపంలో అకస్మాత్తుగా కుక్క రోడ్డుపైకి రావడంతో వాహనాన్ని అదుపు చేయలేక కిందపడిపోయి తలకు, చేతులకు గాయాలయ్యాయి.గాయపడిన ఆయన్ని అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించి అక్కడ నుంచి , మెరుగైన చికిత్స కోసం విశాఖ కేజీహెచ్ కు తరలించగా, చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఈ మేరకు మృతుని భార్య పాకల సుమా కామేశ్వరి (37) ఇచ్చిన ఫిర్యాదు పై చోడవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## నిస్వార్థ సేవకు నిలువెత్తు రూపం సూరినాయుడు

**దేవరాపల్లి, అక్టోబర్ 7, జయ జయహే :**

నిస్వార్థ సేవకు నిలువెత్తు రూపంగా మాజీ సర్పంచ్ కర్రి సూరినాయుడు నిలుస్తున్నారని మామిడిపల్లి గ్రామస్థులు కొనియాడారు. గ్రామంలోని మూడు అంగన్వాడీ కేంద్రాల్లో విద్యనభ్యసిస్తున్న చిన్నారులకు బుధవారం ఆయన సొంత ఖర్చులతో యూనిఫామ్ దుస్తులను కొనుగోలు చేసి, కుట్టించి పంపిణీ చేశారు. మాజీ జడ్పీటీసీ కర్రి సత్యం, మాజీ వైస్ ఎంపీపీ పంచాద సింహాచలం నాయుడు చేతుల మీదుగా గ్రామ పెద్దల సమక్షంలో చిన్నారులకు దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా కర్రి సత్యం మాట్లాడుతూ.. నియోజకవర్గంలోనే తొలిసారిగా అంగన్వాడీ చిన్నారులకు యూనిఫామ్‌లు అందించాలనే ఆలోచన చేయడం అభినందనీయమన్నారు. ఇప్పటికే గ్రామ అభివృద్ధికి తనవంతు కృషి చేసిన సూరినాయుడు, చిన్నారుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని యూనిఫామ్‌లు సమకూర్చడం ప్రశంసనీయమన్నారు. ఆయన సేవలను పలువురు గ్రామస్థులు అభినందించారు. చిన్నారుల తల్లిదండ్రులు సైతం సూరినాయుడికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో చిన్నారులు, వారి తల్లిదండ్రులకు శీతల పానీయాలతో పాటు సీట్లు పంపిణీ చేశారు. కర్రి సూరినాయుడు మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధితో పాటు పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల యువజన విభాగం అధ్యక్షుడు, నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ కమిటీల మాజీ అధ్యక్షుడు, స్థానిక మాజీ సర్పంచ్ కర్రి సూరినాయుడు, వైఎస్సార్‌సీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు చల్లా మహేష్, నాలం శ్రీనివాసరావు, పంచాద మంగునాయుడు, పోతల జగన్నాథం, పోతల సత్తిబాబు, చల్లా సుధాకరరావు, కర్రి నాగంనాయుడు, నౌడు గణేష్, నక్కేల అప్పలనాయుడు, నంధం కన్నారావు, తీడ గణేష్, గనిరెడ్డి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## క్షేత్రస్థాయిలో వరి పొలాలు పరిశీలన

**దేవరాపల్లి, అక్టోబర్ 7, జయ జయహే**

మండలంలోని బోయిలకింతాడ, కలిగొట్ల కొత్తపెంట, ఎన్ జి నగరం, గ్రామాలలో వరి పంట పొలాలను బుధవారం క్షేత్రస్థాయిలో మండల వ్యవసాయాధికారి ఎల్ వై కాంతమ్మ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ వరి పంటలో ఉన్న పురుగులను తెగలను గమనించి వాటి నివారణకు సుడిదోమ వస్తే రైతులు వారం వ్యవధిలో రెండుసార్లు మందు పిచికారి చేయాలన్నారు. మొదటి విడత క్రింద ఎకరానికి 300 గ్రాములు ఎస్ఫేట్, రెండో విడత క్రింద -పై మెట్రిజన్ 120 గ్రాములు లేదా ఇతో పిన్ ఫాక్స్ 200 గ్రాముల లేదా డైనో టేఫ్యు రాన్ 80 గ్రాములు మందును పిచికారి చేయాలన్నారు.పాము పొడ తెగులు వస్తే ( పాచి తెగులు ) ఎక్సోకొనజొల్ 1 ఎకరానికి 400 ఎంఎల్ లేదా ట్రాఫిక్ కొనజాల్ 200 ఎంల్ లేదా మరీ ఎక్కువగా పాచి తెగులు ఉన్నట్లయితే ఆజాక్సి స్ట్రో బిన్ 200 ఎంల్ మందును పిచికారి చేయాలన్నారు. వరి పంటకు సంబంధించి ప్రస్తుతం అడుగు పొట్ట దశలో ఉన్న పొలాలకి యూరియా 20 కేజీలు పోటాష్ 15 వేసుకుంటే వెన్నెలు బాగా వచ్చి తాలు గింజలు రాకుండా ఉంటాయన్నారు. ఆలస్యంగా ముదురు నారు ఉడిచిన వరి మడులకు 15 రోజులకు ఒక సారి యూరియా 15 కేజీల యూరియా జల్లుకోవాలి. అడుగుపొట్ట దశ రాగానే యూరియా 20 కేజీలు పోటాష్ 15 వేసుకుంటే వెన్నెలు బాగా వచ్చి తాలు గింజలు రాకుండా ఉంటాయని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కొమర బాబురావు, కడిమి నాగేశ్వరరావు, మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్. కిరణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.




## 52 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు

**దేవరాపల్లి, అక్టోబర్ 7, జయ జయహే**

: మండలంలోని ఎం.అలమండ గ్రామంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ అనకాపల్లి వారి సౌజన్యతో రైవాడ జలాశయం చైర్మన్ పోతల పాత్రునాయుడు ఆధ్వర్యంలో బుధవారం శ్రీ సూర్య కంటి ఆసుపత్రి వారు శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి డాక్టర్లతో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్యశిభిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరం లో 52 మంది కంటి రోగులను పరీక్షలు చేయగా 20 మందికి కంటి ఆపరేషన్ కు ఎంపిక చేసి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించామని శంకర్ ఫౌండేషన్ క్యాంప్ మేనేజర్ ఎం. అరుణ్ కుమార్ తెలిపారు. మిగిలినవారికి కంటి మందులు ఇవ్వటం జరిగింది. ఈ వైద్య పరీక్షల్లో కంటి నరాలు చికిత్స కోసం, కంటి పై పొర చికిత్స కోసం, కంటి నీటి కాసుల చికిత్స కోసం, కంటి రెప్పల చికిత్స కోసం, మరియు చిన్నపిల్లల కంటి చికిత్స కోసం వీరిని ప్రత్యేకంగా స్పెషల్లిస్టులు (ప్రముఖ డాక్టర్లు) చే ఆసుపత్రిలో చికిత్స చేయుటకు ఈ శిబిరం నుండి మా వద్దకు రెఫెర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొర్లె సన్యాసినాయుడు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, సూర్య కంటి ఆసుపత్రి సురేష్, శంకర్ ఫౌండేషన్ డాక్టర్ అరుణ, నర్సింగ్ స్టాఫ్ విజయ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

For a pure tomorrow.. జయహే

# క్షుద్ర పూజల కలకలం

## పల్నాడులో నిందితుడి అరెస్టుతో వెలుగుచూసిన దిగ్భ్రాంతికర అంశాలు

(ప్రతాప్)

పల్నాడు జిల్లాలో సంచలనం సృష్టించిన గాసి రాజేష్ హత్య కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. నరసరావుపేటకు చెందిన నిఖిల్ అనే వ్యక్తిని అరెస్టు చేయగా, దర్యాప్తులో విస్మయకరమైన విషయాలు వెలుగులోకి వచ్చినట్లు పోలీసులు వెల్లడించారు. మానవ శరీర భాగాలతో క్షుద్ర పూజలు చేస్తే అద్భుత శక్తులు లభిస్తాయని నమ్మకంతో నిందితుడు హత్యలకు పాల్పడినట్లు విచారణలో తేలిందని పేర్కొన్నారు.

అధికారికంగా అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, గాసి రాజేష్ (35) అనే తాపీ మేస్త్రీ గత సెప్టెంబరు 29 రాత్రి నరసరావుపేటలోని కాసు బ్రహ్మానందరెడ్డి కాంప్లెక్స్ వద్ద నిద్రిస్తుండగా హత్యకు గురయ్యాడు. అతని తలపై రాయితో దాడి చేసి హత్య చేసినట్లు పోలీసులు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. అనంతరం మృతదేహంలోని కొన్ని భాగాలను తొలగించిన ఆనవాళ్లు లభించడంతో కేసు మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

సంఘటన స్థలంలోని సీసీటీవీ దృశ్యాలు, ఇతర సాంకేతిక ఆధారాలను విశ్లేషించిన పోలీసులు నిందితుడి కదలికలను గుర్తించారు. అనంతరం నిఖిల్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా, రాజేష్ హత్యతో పాటు 2018లో జరిగిన మరో హత్యలోనూ అతని ప్రమేయం ఉన్నట్లు బయటపడిందని వెల్లడించారు. 2018లో నాగరాజు అనే వ్యక్తిని హత్య చేసిన అనంతరం మృతదేహంలోని వేలిని తీసుకెళ్లినట్లు నిందితుడు ఒప్పుకున్నాడని




పోలీసులు పేర్కొన్నారు. రెండు కేసుల్లోనూ మృతదేహాల నుంచి శరీర భాగాలు అదృశ్యమవడం విచారణను కొత్త కోణంలోకి తీసుకెళ్లింది.

పోలీసుల కథనం ప్రకారం, మానవ శరీర భాగాలను ఉపయోగించి పూజలు చేస్తే ప్రత్యేక శక్తులు వస్తాయనే మూఢనమ్మకంతో నిందితుడు నిఖిల్వ్య వహరించినట్లు గుర్తించారు. అయితే నిందితుడి మానసిక ఆరోగ్య పరిస్థితిపై కూడా దర్యాప్తు అధికారులు దృష్టి పెట్టినట్లు సమాచారం. ఈ కేసులో సేకరించిన సాక్ష్యాధారాలు, సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా అరెస్టు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

ఈ ఘటన మరోసారి సమాజంలో ఇంకా కొనసాగుతున్న మూఢనమ్మకాల ప్రమాదకర రూపాన్ని వెలుగులోకి తీసుకొచ్చింది. శాస్త్రీయ ఆలోచనకు విరుద్ధంగా ఉన్న క్షుద్ర విశ్వాసాలు కొన్నిసార్లు ఎంతటి దారుణాలకు దారితీస్తాయో ఈ ఉదంతం గుర్తుచేస్తోందని సామాజిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. కేసుకు సంబంధించి పూర్తి వివరాలు న్యాయపరమైన విచారణ అనంతరం మరింత స్పష్టమయ్యే అవకాశం ఉందని పోలీసులు పేర్కొన్నారు. ప్రస్తుతం నిందితుడిని రిమాండ్‌కు తరలించి తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

(మీడియా వార్తల ఆధారంగా)

## సిసి రోడ్ల నిర్మాణానికి

# 3.27 కోట్ల మంజూరు

మాడుగుల అక్టోబర్ 7 జయ జయహే



మాడుగుల నియోజకవర్గంలో గల మాడుగుల దేవరపల్లి మండలాల్లో వివిధ గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి విబిజి రాంజీ పథకం ద్వారా మూడు కోట్ల 27 లక్షల రూపాయలు మంజురైనట్టు స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కార్యాలయం బుధవారం తెలిపింది. వాటిలో భాగంగామాడుగుల మండలంలో శంకరం పంచాయతీ చిట్టి గెడ్డ కి 50 లక్షలు,చిట్టి గెడ్డ -2 కి మరో 50 లక్షల రూపాయలు,రాయ పాలెంకి 20 లక్షల రూపాయలు,జాలంపల్లి పంచాయతీ పాతూరు కి 30 లక్షలు రూపాయలు మంజూరైనట్టు తెలిపారు. అలాగేదేవరాపల్లి మండలం లో వాలాబు పంచాయతీ వాలబు నుండి కోణం వయా కే టి పాలెం వరకు రోడ్డు నిర్మాణానికి 30 లక్షల రూపాయలు, అలాగే కేటి పాలెం కి 50 లక్షల రూపాయలు, కోణం రోడ్ నుండి గొడుగుమమిడి కి 45 లక్షల రూపాయలు, చింతలపూడి పంచాయతీ వీరభద్రపేట గ్రామంకాశిపురం - చింతలపూడి భీటి రోడ్డు కి 32 లక్షల రూపాయలు మంజూరైనట్టు పేర్కొన్నారు.



## ఇడ్లీల్లో ప్రొటీన్ అధికంగా ఉండాలంటే..!

బ్రేక్‌ఫాస్ట్ అనగానే సౌతిండియన్ క్లాసిక్స్ ఇడ్లీ, దోశలే ముందుగా అందరికీ గుర్తుకొస్తాయి. పోషకాలతో కూడిన ఈ అల్పాహారాలు గంటల కొద్దీ కడుపు నిండిన భావనను కలిగిస్తాయి. అయితే ఇడ్లీల్లో మన శరీరానికి శక్తిని అందించే ప్రొటీన్లు ఎంతవరకూ ఉంటాయనే వివరాలను ఆహార నిపుణులు క్రిష్ అశోక్ అందించారు. ఇడ్లీల్లో మినప పప్పు ఉండటంతో ప్రొటీన్ అధికంగా ఉంటుందనే అంచనాలు సరైనవి కాదని ఇవి మనం అనుకునే ప్రొటీన్ హీరోలు కావని అశోక్ చెబుతున్నారు. ఇడ్లీలో ఒకటి నుంచి రెండు గ్రాముల మించి ప్రొటీన్ ఉండదని, ఓ పూరీలో ఉండే ప్రొటీన్‌తో ఇది సమానమని చెప్పారు. ఇడ్లీ పిండిలో తగినంత పప్పు ఉండకపోవడం ప్రధాన కారణమని, ఇడ్లీ పిండిలో మూడొంతులు రైస్, ఓ వంతు మినపప్పు ఉంటుంది. ఇది చాలా తక్కువ పరిమాణమని క్రిష్ అశోక్ చెబుతున్నారు. రెస్టారెంట్స్‌లో పప్పు శాతం ఇంకా తక్కువగా ఉంటుందని అన్నారు. అధిక ధర కారణంగా పప్పులను వారు మరింత తక్కువగా వాడతారని చెప్పారు. పప్పు కూడా ప్రొటీన్‌కు ముఖ్యమైన వనరు కాదని అన్నారు. ఇక ఇడ్లీలో ప్రొటీన్ అధికంగా ఉండాలంటే ఇడ్లీ పిండిలో రైస్ కంటెంట్‌ను తగ్గించి పప్పును ఎక్కువగా జోడించాలని సూచించారు. ప్రొటీన్ అధికంగా ఉండేందుకు మినపప్పు బదులు సోయాబీన్స్ వాడాలని చెప్పారు. 100 గ్రాముల సోయాబీన్‌లో 36 గ్రాముల ప్రొటీన్ ఉంటుంది. సోయాబీన్‌ను వాడటం ద్వారా ఒక ఇడ్లీలో నాలుగు గ్రాముల ప్రొటీన్ లభిస్తుందని క్రిష్ అశోక్ చెబుతున్నారు.





## ఆహారంతో ఆక్సిజన్

స్ట్రాబెర్రీ: అత్యధిక స్థాయిలో యాంటిఆక్సిడెంట్లు లభించే పండ్లలో స్ట్రాబెర్రీలు ముందుంటాయి. ఇవి శరీరంలోకి ప్రవేశించే వ్యాధికారక బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. వీటిలోని పాలీఫినాల్ సమ్మేళనాలు.. ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి. స్ట్రాబెర్రీల్లో సమృద్ధిగా దొరికే విటమిన్ సి మూలకాలు.. శరీరంలోని పోషక లోపాలను సవరిస్తాయి. వీటిని తరచుగా తీసుకోవడం వల్ల శరీరానికి కావాల్సినంత శక్తి లభించడంతోపాటు ఆక్సిజన్ స్థాయులూ పెరుగుతాయి.

మామిడి: రుచిలోనే కాదు.. మనిషికి ఆరోగ్యాన్ని ప్రసాదించడంలోనూ మామిడి పండు రారాజే! మామిడి పండ్లలో 'బీటా కెరోటిన్' అనే పదార్థం ఉంటుంది. రోగనిరోధక శక్తిని పెంచడంలో ఇది ఎంతో సాయపడుతుంది. ఇందులో ఉండే విటమిన్ ఎ, విటమిన్ సి.. శరీరానికి అనేక వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయి. వీటిని తినడం వల్ల శరీరంలో ఆక్సిజన్ లెవెల్స్ కూడా పెరుగుతాయి.

# కంటి ఆరోగ్యం జాగ్రత్త



**ఈ అలవాట్లు మానుకావాల్సిందే! అత్యంత ప్రధానమైనవే అయినప్పటికీ రోజువారీ పనుల్లో పడిపోయి కండ్ల ఆరోగ్యం గురించి మనం అంతగా పట్టించుకోం. అయితే, గంటల తరబడి డిజిటల్ తెరలకు అతుక్కుపోవడం, బల్బుల కాంతిలో గడపడం, ఆధునిక జీవనశైలి మన కండ్ల ఆరోగ్యానికి హాని చేస్తున్నాయి.**

అత్యంత ప్రధానమైనవే అయినప్పటికీ రోజువారీ పనుల్లో పడిపోయి కండ్ల ఆరోగ్యం గురించి మనం అంతగా పట్టించుకోం. అయితే, గంటల తరబడి డిజిటల్ తెరలకు అతుక్కుపోవడం, బల్బుల కాంతిలో గడపడం, ఆధునిక జీవనశైలి మన కండ్ల ఆరోగ్యానికి హాని చేస్తున్నాయి. మొదట్లో ఏమంత ఇబ్బందిగా అనిపించకపోయినా ఈ



అలవాట్లు దీర్ఘకాలంలో కంటి సమస్యలకు అంటుకడతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కంటి సమస్యలకు కారణమయ్యే కొన్ని అలవాట్ల పట్ల శ్రద్ధ చూపాలని సలహా ఇస్తున్నారు.

### డిజిటల్ తెరల దెబ్బ

స్మార్ట్‌ఫోన్లు, టీవీలు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌ల తెరలను గంటల తరబడి చూస్తుండటంతో కండ్లు ఒత్తిడికి గురవుతాయి. దీంతో పొడిబారడం, మంట, చూపులో సమస్యలు మొదలైనవి తలెత్తుతాయి. ఇవన్నీ అలా ఉంచితే తెరల నుంచి సోకే బ్లూ లైట్ మన నిద్రా చక్రం మీద దుష్ప్రభావం చూపుతుంది. డిజిటల్ పరికరాల వాడకం తప్పనిసరి కాబట్టి, 20 20 20 నియమాన్ని పాటించాలి. ప్రతి ఇరవై నిమిషాలకోసారి ఇరవై సెకండ్లు విరామం తీసుకోవాలి. ఓ ఇరవై అడుగుల దూరంలో ఉన్న వస్తువును చూడటమే ఈ విధానం. చిన్నపిల్లలు అదేపనిగా డిజిటల్ తెరలకు అతుక్కుపోతే హ్రస్వదృష్టి సమస్య తలెత్తుతుంది. కాబట్టి, ఆరుబయట ఆటలకు ప్రాధాన్యం ఇవ్వాలి.

### సమస్య నిర్లక్ష్యం

తలనొప్పి, ఎక్కువ రోజులు కండ్లు పొడిబారడం, అలసిపోయినట్టు ఉండటం మొదలైనవి తీవ్రమైన కంటి సమస్యలకు తొలి సంకేతాలు. వీటిని నిర్లక్ష్యం చేస్తే మరిన్ని సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి కండ్లలో అసౌకర్యంగా ఉన్నా, చూపులో ఇబ్బందిగా అనిపించినా కండ్ల డాక్టర్‌ను సంప్రదించడం మంచిది. నిర్లక్ష్యం చేయకూడదు.

### రక్తంలో చక్కెర.. రక్తపోటు

ఆరోగ్యకరమైన శరీరంతోనే ఆరోగ్యకరమైన కండ్లు సాధ్యమవుతాయి. ఒకవేళ మధుమేహం, అధిక రక్తపోటు ఉంటే కండ్ల మీద దుష్ప్రభావం పడుతుంది. మధుమేహ రోగుల్లో కంటి శుక్లాలు, గ్లకోమా, డయాబెటిక్ రెటినోపతీ, కంటి ఇన్ఫెక్షన్లు తలెత్తే ముప్పు ఎక్కువ. కాబట్టి రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయులు, కొలెస్ట్రాల్ స్థాయులను అదుపులో పెట్టుకోవడంఅత్యవసరం.

### సొంతవైద్యం వద్దు

కండ్లకు ఏదైనా ఇబ్బంది వస్తే డాక్టర్ దగ్గరికి వెళ్లకుండా మనకు తెలిసిన వైద్యమో, తెలిసినవాళ్లు చెప్పిందో చేసేసుకుంటూ ఉంటాం. ఇక స్థానిక మందుల దుకాణానికి వెళ్తే కంటిమంట, అసౌకర్యానికి మామూలు డ్రాప్స్ ఇస్తాడు. అయితే, వీటిలో స్టెరాయిడ్స్ ఉండే అవకాశం ఉంటుంది. దీర్ఘకాలంలో ఇవి కండ్లకు హానిచేస్తాయి. కాబట్టి, కంటి డాక్టర్ సూచించిన డ్రాప్స్ మాత్రమే వాడాలి.

### అల్ట్రావయోలెట్ కిరణాలు

సూర్యుడి కాంతిలో అల్ట్రావయోలెట్ (యూవీ) కిరణాలు కూడా ఉంటాయి. తగిన జాగ్రత్తలు తీసుకోకుండా ఎండలో తిరిగితే కాలం గడిచేకొద్దీ కండ్లలో శుక్లాలు, మాక్యులర్ డిజనరేషన్ (వయసు పెరిగే కొద్ది తలెత్తే దృష్టిలోపం) లాంటి సమస్యలు తలెత్తుతాయి. సన్ గ్లాసెస్ వాడటం వల్ల అల్ట్రావయోలెట్ కిరణాల నుంచి కండ్లను రక్షించుకోవచ్చు. మనం వాడే సన్‌గ్లాసెస్ కూడా యూవీ ఏ, యూవీ బీ రేడియేషన్ నుంచి కూడా రక్షణను ఇచ్చేవై ఉండాలి.

### సిఫారసు చేయని అద్దాలు

కంటి చూపు బాగుండాలన్నా, కంటి సమస్యల తొలి సంకేతాలను గుర్తించాలన్నా క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలి. అయితే, చాలామంది వీటి గురించి అంతగా పట్టించుకోరు. తమ చూపు బాగానే ఉందనుకుని కంటి అనారోగ్య లక్షణాలను నిర్లక్ష్యం చేస్తారు. మరో విషయం డాక్టర్లు సూచించిన కళ్లద్దాలు వాడకపోతే సమస్య ముదిరిపోతుంది. కాబట్టి, కంటి ఆరోగ్యం కాపాడుకోవడానికి నలభై లోపువాళ్లయితే రెండేండ్లకోసారి, నలభై దాటితే ఏడాదికోసారి పరీక్షలు చేయించుకోవడం తప్పనిసరి.

Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1, BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com